


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 23, డిసెంబర్ 2025 | 16 పేజీలు




2లో...



## ప్రమాణ స్వీకార 'పంచాయితీ'..!

**గెలుపు పత్రాల గందరగోళం**

**దామరవంచలో కొనసాగిన ఉత్కంఠ**

గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని దామరవంచ గ్రామంలో నూతన పంచాయతి పాలకవర్గ ప్రమాణస్వీకార పర్వం ఉత్కంఠ పరిస్థితుల మధ్య కొనసాగింది. ఇద్దరు సర్పంచ్ అభ్యర్థుల వద్ద



# కాలుష్యపు కోరల్లో.. మేడారం అడవులు

- ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహణకి కనపడని కార్యరూపం
- గత జాతర నిర్వహణలో ప్లాస్టిక్ రహిత జాతర నిర్వహణకి కార్యరూపం ఇవ్వని యంత్రాంగం
- కలగానే పర్యావరణ హిత మేడారం జాతర నిర్వహణ...
- ప్లాస్టిక్,గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టలు
- పచ్చని వనాల సాక్షిగా వ్యర్థాలపై కప్పిన మట్టి కుప్పలు
- పంచాయతీ అధికారుల అక్రమాలకు సజీవ సాక్షాలు
- జిల్లా కలెక్టర్ ను సైతం మాయ చేస్తున్న పంచాయతీ యంత్రాంగం
- భూగర్భ జలాల విషతుల్యానికి బీజం వేస్తున్న అధికార యంత్రాంగం
- ప్రకృతి సజీవంగా ఉంటేనే చరిత్రలో పుటల్లో మేడారం వెయ్యేళ్ళు నిలిచేది

2లో..

**మేడారంలో స్వచ్ఛతపై అధికార యంత్రాంగానికి చిత్త ఏది...?**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

మేడారంలో పచ్చని అడవుల సాక్షిగా ప్లాస్టిక్ గాజు వ్యర్థాల కుప్పలను గుట్టు చప్పుడు కాకుండా పాతి పెడుతున్నారు. పర్యావరణ హితంగా మేడారం జాతర నిర్వహణకు పెద్దపీట వేయాల్సిన పంచాయతీ అధికారులు తమ లక్ష్యాన్ని మరిచారు.గత జాతర నిర్వహణలో ప్లాస్టిక్ రహిత జాతర నిర్వహణకి కార్యరూపం ఇవ్వని యంత్రాంగం పారిశుధ్య నిర్వహణలో పర్యావరణానికి చేటు చేసారు.ప్రస్తుత జిల్లా పంచాయతీ అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ ను కూడా మాయ చేస్తున్నారని భక్తుల నుండి ఆరోపణలు ఉన్నాయి.



2లో..

# మానుకోటలో పందుల.. స్వైర విహారం

- -20రోజులుగా కనబడని మున్సిపాలిటి అధికారులు
- -రోడ్లపై పేరుకపోయిన చెత్తచెదారం
- -సైడ్ డ్రైనేజిలో పెరిగిన పిచ్చిమొక్కలు
- -మున్సిపాలిటిలో రోగాల బారిన పడుతున్న ప్రజలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటిలో అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లపై చెత్త పేరుకపోయి, సైడ్ డ్రైనేజిలో పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తుంది. గత 20రోజులుగా ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకపోయి దుర్వాసన రావడంలో మున్సిపాలిటి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శీతాకాలం కావడంతో వ్యాదులు తొందరగా వ్యాప్తి చెందుతాయని పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు.

**-పందుల స్వైర వివాహారం:**

మున్సిపాలిటి పరిధిలో చెత్త పేరుకపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మున్సిపాలిటి వారు సరైన సమయంలో చెత్తను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పందులు చెత్తను చెల్లాచెదురు చేయగా చెత్త



2లో..

**చిట్యాల, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలో రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వాడు సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగిపోయింది. 2019 జనవరి లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి 2024,2025 రెండేళ్లు ప్రత్యేక అధికారులతో పాలనా కొనసాగింది. ఇంత వరకు బాగానే ఉన్నా గ్రామ పంచా యతీకి సంబంధించిన ఖర్చులను పంచాయతీ కార్యదర్శులు తమ జీతాలు, సొంత ఖర్చులతో కాలం వెళ్లదీశారు.

పంచాయతీ కార్యదర్శుల బిల్లులు

# చెల్లించేది ఎవరు....!?

- -రెండేళ్ల కాలంగా ఖర్చులు భరించిన పంచాయతీ కార్యదర్శులు..
- -నూతన సర్పంచ్‌లు తమ గోడు ఆలకించేనా...!

ప్రస్తుతం నియమించబడిన సర్పంచ్ ల ముందు పంచాయతీ కార్యదర్శులు తమ ఖర్చుల వివరాలను పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే వారు భరించిన సొంత ఖర్చులను గ్రామపంచాయతీల నుండి ఇస్తారా? లేదా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందా అనే మీమాంసలో పంచాయతీ కార్యదర్శులు పడ్డారు. 2019లో జరిగిన ఎన్నికల కాల పరిమితి మించి రెండేళ్లు గడిచిన విషయం తెలిసిందే. అప్పటినుండి గ్రామపంచాయతీల పరిపాలన పంచాయతీ కార్యదర్శులపై పడింది. సిబ్బంది నిర్వహణ, వారి జీతభత్యాలు, పండగలు, ప్రభుత్వ కార్యకలాపాలు అన్నింటికీ పంచాయతీ కార్యదర్శులు ముందుండి నడిపించారు.

## కాలుష్యపు కోరల్లో మేడారం అడవులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహణ ఆదేశాలు గోడలపై రాతలుగానే మిగులుతున్నాయి.రాబోయే వెయ్యి ఏళ్ల చరిత్ర పుటల్లో మేడారం మహా జాతర శాశ్వత అభివృద్ధి పనులు నిలిచేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టింది. భావితరాలకు అందాల్సిన స్వచ్ఛమైన నీటి వనరులు అధికారుల నిర్లక్ష్యంతోభూగర్భ జలాల విషతుల్యానికి బీజం వేసి చేతులు దులుపుకుంటున్నారు.

**ప్రకృతి సజీవంగా ఉంటేనాచరిత్రలో పుటల్లో మేడారం వెయ్యేళ్ళు నిలిచేది**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క,మంత్రి కొండా సురేఖ స్థానిక గిరిజన ఆచార, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా మేడారం అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రకృతిలో మమేకమైన వనదేవతల పరిసరాలు వ్యర్థాల గుట్టలుగా మారుతున్నాయి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నుండి మేడారం మహా జాతర మరింత ప్రసిద్ధిగాంచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జాతరకు వెచ్చించిన వ్యయం వందల కోట్ల దాటుతోంది.రెండేళ్లకోసారి అత్యంత ఘనంగా నిర్వహించే ఈ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తోంది.ఈ జాతర నిర్వహణలో పారిశుధ్యపరంగా ప్రముఖ పాత్ర పోషించే పంచాయతీ శాఖకి నిధులు కూడా అధికంగానే ఉంటున్నాయి. పారిశుధ్యానికి వెచ్చించాల్సిన ఈ నిధులపై గడచిన కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ అధికారులు దిగమింగుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి.పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన నిధులు దిగమింగి పూర్తిస్థాయిలో పారిశుద్ధ నిర్వహణ చేపట్టకుండా ప్లాస్టిక్, గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టల పై కప్పిన మట్టి కుప్పలు పంచాయతీ అధికారుల అక్రమాలకు సజీవ సాక్షాలుగా నేటికి నిలిచే ఉన్నాయి.

**భూగర్భ జలాల విషతుల్యానికి బీజం వేస్తున్న అధికార యంత్రాంగం**

మేడారం పరిసర ప్రాంతాల నుండి సేకరించిన వ్యర్థాలలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్,గాజు, ఇనుము వంటి వ్యర్థాలను వేరువేసి భూమిలో కుళ్లిపోయే వ్యర్థాలను మాత్రమే స్థానికంగా అధికారికంగా గుర్తించిన ప్రదేశాలలో పూడ్చి పెట్టాలి.కానీ ఇందుకు విరుద్ధంగామేడారం పరిసర ప్రాంతాలను అధికారికంగా గుడ్డేలుగులగుట్ట,ఆర్టీసీ బస్టాండ్ వెనుక కొంగుల మడుగు,ఊరటం పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్,గాజు వ్యర్థాలు బహిరంగంగానే భూమిలో పాతి పెడుతున్నారు. ఈ దుశ్చర్య వలన సమీప ప్రాంతంలోని నీటి వనరులు రానున్న రోజుల్లో కాలుష్యపు కోరల్లో చిక్కనున్నాయి. కలుషితమవుతున్న పరిసరాలపై పర్యావరణ వేత్తల పెదవి విరుస్తున్నారు.ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నా... క్షేత్రస్థాయిలో పారిశుద్ధ నిర్వహణను చివరి ఘట్టంలో వ్యర్థాలను మట్టిలో కప్పి పెట్టిపర్యావరణకి చేటు చేస్తున్న అధికారుల తీరుపై ప్రకృతి ప్రేమికులు,భక్తులు ఆగ్రహంగానే ఉన్నారు.జిల్లా కలెక్టర్ ను,మంత్రి సీతక్కను సైతం పారిశుద్ధ నిర్వహణలో పంచాయతీ యంత్రాంగంతప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు భక్తుల నుండి వినవస్తున్నాయి. గత జాతరలో పారిశుధ్య నిర్వహణలో తప్పిదం చేసిన అధికారులు పాత పద్ధతిని ఎంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ప్రకృతి సజీవంగా ఉంటేనా కదా చరిత్రలో పుటల్లో మేడారం వెయ్యేళ్ళు నిలిచేదన్న భక్తుల ప్రశ్నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుని ప్లాస్టిక్ రహిత మేడారంగా తీర్చిదిద్దడానికి ముందుకు కదులుతుందో చూడాలి మరి.

## మానుకోటలో పందుల స్వైరవిహారం

(మొదటి పేజీ తరువాయి..)

మొత్తం రోడ్డు వెడల్పునా, ఇళ్ల ముందు పడడంతో దాంతో వచ్చే దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా పందులకు కుట్టిన దోమలు తిరిగి మనుషులకు కుట్టడంతో బొదకాలు, డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు బిక్కుబిక్కుమంటు గడుపాల్సి వస్తుందన్నారు.

-సైడ్ డ్రైనేజిలో పిచ్చి మొక్కలు:

సంబంధిత మున్సిపాలిటి అధికారులు స్థానికంగా ఉన్న కాలనీలో తిరిగి ఎక్కడ చెత్త ఉందో గమనించి కార్మికులతో చెత్తను తొలగించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సైడ్ డ్రైనేజీలో చెత్త పేరుకపోయి నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తిచెంది రోగాల బారిన పడడానికి కారణం అవుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం పిచ్చి మొక్కలను తొలగించకుండా నెలల తరబడి ఉండడంతో అవి వృక్షాలుగా మారడంతో వాటి వేర్లు గోడలల్లోకి వెళ్లి గోడలకు క్రాక్ వస్తుందని స్థానికంగా నివాసం ఉంటున్న వారు ఆవేదన చెందుతున్నారు.

మేము మున్సిపాలిటికి కట్టాల్సిన అన్ని రకాల పన్నులు సకాలంలో కడుతున్నామని అయినా మున్సిపాలిటీ వారికి ఎందుకంత నిర్లక్ష్యమని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వీదులను మాత్రమే శుభ్రం చేసి మిగిలిన వీదులను పట్టించుకోవం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పట్టణంలోని ఎల్.ఐ.సి కార్యాలయం వెనుక బజార్లో చెత్త పేరుకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఇతర కాలనీల్లో కూడా ఇదే తంతు జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చొరవ చూపి సంబంధిత అధికారులు మున్సిపాలిటిలో ఉన్న కాలనీలను శుభ్రపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

-మున్సిపల్ కమిషనర్‌కు వివరణకై ఫోన్ చేయగా వారు స్పందించలేదు.

## పంచాయతీ కార్యదర్శుల బిల్లులు చెల్లించేది ఎవరు....!?

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయతీలలో ఏలాంటి నిధులు లేనప్పటికీ పంచాయతీ కార్యదర్శులు తమ జీవితాలను గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం వెచ్చించారు. ఒక్కొక్క గ్రామపంచాయతీకి సుమారుగా రూ ఐదు నుండి రూ 10 లక్షల వరకు ఖర్చు చేసినట్లుగా పంచాయతీ కార్యదర్శులు లెక్కలు చూపుతున్నారు. వారి కుటుంబ సభ్యుల ఖర్చులను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధి కోసం జీతాలను వెచ్చించినట్లుగా చెబుతున్నారు. నిత్యం గ్రామాలను సందర్శించి, అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సొంత డబ్బులను వెచ్చించినట్లుగా పంచాయతీ కార్యదర్శులు అధికారులకు విన్నవించుకుంటున్నారు. నూతనంగా వచ్చిన సర్పంచుల ముందు తొలుత పంచాయతీ కార్యదర్శుల గోడు వినిపించనుందని భావిస్తున్నారు. తమ జేబుల నుండి ఖర్చులు చేసిన డబ్బులను ఆధారాలతో సహా సమర్పించనున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, తాము రెండేళ్లపాటు ఖర్చు చేసిన డబ్బులను ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వం ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శుల ఖర్చుల వివరాలకు డబ్బులు విడుదల చేస్తే తప్ప గ్రామపంచాయతీల నుండి తీసుకునే అవకాశం ఉండబోదని చావు కబురు చల్లగా చెబుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం తాము ఖర్చులు చేసిన డబ్బులను చెల్లించి ఆదుకోవాలని పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయను...!

**-కాటారం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..**

**-కాటారం సర్పంచ్ పంతకాని సడవలి**

**-కాటారం పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలుధీరింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పంతకాని సడవలి సర్పంచ్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ముహూర్తం ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశంచి నిర్వహించి సర్పంచ్‌గా పంతకాని సడవలి, ఉప సర్పంచ్‌గా కొండగోర్ల బాణయ్యతో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ పంతకాని సడవలి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా, కాటారం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిరు. ప్రజా సమస్యలైన తాగునీరు, డ్రేనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. సమిష్టి నిర్ణయాలతో వార్డు సభ్యులను, గ్రామ ప్రజలను కలుపుకొని పారదర్శకమైన పాలన అందిస్తానని తెలిపారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అభివాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాటారం గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.





## ప్రమాణ స్వీకార 'పంచాయితీ'..!

(మొదటి పేజీ తరువాయి..)

గెలుపు ధృవీకరణ పత్రాలు ఉండడంతో గందరగోళ పరిస్థితికి దారితీసింది. తెల్లవారితే ప్రమాణ స్వీకార ప్రక్రియకు ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో ఆదివారం రాత్రి సర్పంచ్‌గా ఓడి పోయినట్లుగా అధికారులు ప్రకటించిన అభ్యర్థి తన వద్ద గెలుపు ధృవీకరణపత్రం ఉందని, తాను కూడా ప్రమాణ స్వీకారానికి హాజరవుతానని సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేయడంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా వైరల్‌గా మారింది. దీంతో సోమవారం జరగాల్సిన ప్రమాణస్వీకార ఘట్టంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనన్న ఉత్కంఠ కొనసాగగా అధికారులు పోలీసుల సహకారంతో ప్రమాణ స్వీకార తంతును ఎట్టకేలకు పూర్తి చేయడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. దామరవంచ గ్రామ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పక్షాన సనప సుజాతసుదర్శన్, బీఆర్ఎస్ పక్షాన నూనావత్ స్వాతిరవినాయక్‌లు పోటీ పడగా ఈనెల 11న పోలింగ్ తర్వాత నిర్వహించిన కౌంటింగ్‌లో తొలుత బీఆర్ఎస్ అభ్యర్థి మూడు ఓట్ల మెజారిటీతో ఉన్నారని, కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థన మేరకు రికౌంటింగ్ నిర్వహించగా కాంగ్రెస్ అభ్యర్థికి ఒక ఓటు మెజారిటీ రావడంతో ఆమె గెలుపొందినట్లు ప్రకటించిన ఎన్నికల అధికారులు గెలుపు ధృవీకరణపత్రం జారీ చేసారు. పంచాయతీ పరిధిలోని పది వార్డులకు గాను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఐదు వార్డుల చొప్పున గెలుచుకోగా ఉపసర్పంచ్ ఎన్నిక కూడా ఇచ్చిన గడువులోగా జరగకపోవడంతో నాలుగు రోజుల తర్వాత ప్రత్యేకాధికారి ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. ఈలోగా ఈనెల 22న అన్ని పంచాయతీల్లో నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు దామరవంచ గ్రామంలో కూడా ఈ తంతు నిర్వహణకు పాలకవర్గ సభ్యులకు పంచాయతీ కార్యదర్శి ఎజెండా జారీ చేసారు. ఒకవైపు ప్రమాణ స్వీకార వేడుకకు ఏర్పాట్లు జరుగుతుండగానే బీఆర్ఎస్ అభ్యర్థి నూనావత్ స్వాతిరవినాయక్ తాను సర్పంచ్‌గా గెలిచినట్లు ఎన్నికల అధికారులు జారీ చేసిన గెలుపు ధృవీకరణ పత్రాన్ని బహిర్గతం చేసి ఉత్కంఠకు తెరలేపారు. దీంతో ఒకే గ్రామంలో ఇద్దరు అభ్యర్థులకు సర్పంచ్ గెలుపు ధృవపత్రాలు జారీ చేయడమేమిటన్న చర్చ సర్వత్రా కొనసాగింది. ఆ గ్రామంలో కూడా రాజకీయవేడి రగిలించింది. కాగా బీఆర్ఎస్ అభ్యర్థి చూపుతున్న ధృవపత్రం తాము జారీ చేసింది కాదని, నకిలీ ధృవపత్రం సృష్టించారని అదేరాత్రి రిటర్నింగ్ అధికారి గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఇక సోమవారం పాలకవర్గ ప్రమాణ స్వీకార ఘట్టానికి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాట్లు చేయగా ముందు జాగ్రత్తగా ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ప్రమాణ స్వీకారానికి సర్పంచ్ సనప సుజాతతో పాటు వారి ప్యానెల్‌కు చెందిన ఉపసర్పంచ్, నలుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. మరోవైపు నూనావత్ స్వాతి తన వద్ద ఉన్న గెలుపు ధృవపత్రంతో తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి తాము కూడా ప్రమాణ స్వీకారం చేస్తామని గ్రామపంచాయతి కార్యాలయానికి చేరుకునే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. అధికార బలంతో తమకు అన్యాయం చేస్తున్నారని, మూడు ఓట్ల మెజారిటీతో గెలిచినా ఆ తర్వాత తమను కౌంటింగ్ వద్దకు అనుమతించకుండా రికౌంటింగ్ పేరుతో కాంగ్రెస్ అభ్యర్థి ఒక్క ఓటు తేడాతో గెలిచినట్లు ప్రకటించారని స్వాతి ఆరోపించారు. తమకు కూడా గెలుపు ధృవపత్రం జారీ చేసారు కాబట్టి తనతో కూడా ప్రమాణ స్వీకారం చేయించాలని స్వాతి, ఆమె భర్త రవినాయక్, వార్డు సభ్యులు వాదనకు దిగడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది. ఈలోగా అక్కడి పరిస్థితిపై ఉన్నతాధికారులతో మాట్లాడి క్లారిఫై చేసుకున్న ప్రత్యేకాధికారి మంగీలాల్ పంచాయతి కార్యాలయం వద్ద అందుబాటులో ఉన్న వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తుండగానే మిగిలిన వార్డు సభ్యులు కూడా అక్కడికి చేరుకోవడంతో అందరు వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ ఉపేందర్, సర్పంచ్ సనప సుజాతతో ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో ప్రమాణస్వీకార ఘట్టం సుఖాంతమైంది. ఇదిలా ఉండగా తమ వద్ద ఉన్న గెలుపు పత్రం ఆధారంగా న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని, న్యాయం జరిగేవరకు పోరాడుతామని బీఆర్ఎస్ అభ్యర్థి నూనావత్ స్వాతిరవినాయక్ అన్నారు.

## జీపీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే

రఘునాథపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉపసర్పంచ్,



వార్డు సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటూ నీతి నిజాయితీతో పని చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందగలుగుతారని సూచించారు. గ్రామ అభివృద్ధి విషయంలో నూతన సర్పంచులకు తోడుగా ఎమ్మెల్యేగా నేను, ఎంపీతో పాటు ప్రభుత్వం ఉంటుందని గ్రామాలలో నూతన సర్పంచులు అభివృద్ధి పనులు చేయడానికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా ప్రతీ గ్రామానికి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సర్పంచులు గ్రామ సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో పనులుపూర్తి చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, మనం చేసిన పనులే మనల్ని కాపాడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ వారి కష్టసుఖాలలో అండగా నిలవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేకాధికారులు

నర్మెట, డిసెంబరు 22 ప్రభాతవార్త :

నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులచే ప్రత్యేక అధికారులు సోమవారం పదవి ప్రమాణ స్వీకారాలు చేయించారు. నర్మెట మండలంలో 17 పంచాయతీలకు 17మంది సర్పంచులు, 17మంది ఉపసర్భంచులు, 131మంది వార్డు సభ్యులు ఈ సందర్భంగా ప్రమాణాలు చేసి బాధ్యతలు చేపట్టారు. గోపగోని శ్రీధర్‌గౌడ్ - నర్మెట, కంతి ఆంజనేయులు - వెల్దండ, బానోత్ రమేష్ - కన్నబోయిన గూడెం, మాలోత్ బుజ్జి - బొమ్మకూర్, పందుగజ్యోతి - హనుమంతపురం, బానోత్ మహేందర్ - మల్కాపేట, బిరెడ్డి చిన్నపరెడ్డి - గుంటూరుపల్లి, ధరావత్ రాజమణి - ఇప్పలగడ్డ, పగిడిపాటి రాజు - ఆగపేట, బానోత్ బాలాజీ - ఇసుక బాయ్‌తండా, లింగాల హైమ - మచ్చుపహాడ్, భూక్య శంకర్ - సూర్యబండ తండా, మోనిక - లోక్యతండ, నున్సావత్ అరుణ - డిసి తండా, భూక్య పద్మ - మాన్సింగ్ తండా, చెవులకుమార్ - గండీరామారం సర్పంచ్ బంధువు మృతి చెందడంతో ప్రమాణ స్వీకారోత్సవం వాయిదా పడింది. బోలగానిరేఖ అమ్మాపురంలో సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు . మండల ప్రత్యేక అధికారి వైద్యం శ్రీకాంత్, ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, ఎంపీవో వెంకట మల్లికార్జున్, ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమరవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## .వెల్ది ఆదర్శ పాఠవాలలో ఘనంగా గణితశ్త్రాస దినోత్సవం

రఘునాథపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త :

ప్రముఖ గణితవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రఘునాథపల్లి మండలం వెల్ది ఆదర్శ పాఠశాలలో జాతీయ గణిత దినోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత



ఉపాధ్యాయులు కోమటి మోహన్రావు, షహనా సుల్తానా, కాసం మాలతి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గడ్డం జయశ్రీ, ఉపాధ్యాయులతో కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మోహన్ రావు, షహనా సుల్తానా శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత విశేషాలు వివరించారు. "రామానుజన్ వలె కష్టపడితే ఎవరైనా అద్భుతమైన జ్ఞానాన్ని సముపార్జించవచ్చుని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని" అన్నారు. గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకి క్విజ్, రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, దారం శ్రీనివాస్, మల్లం శ్రీధర్, కట్ట రాజు, తుమ్మ రవి, రుద్రమదేవి, వినీల, సౌజన్య ప్రియ, పార్వతి, విజయ, శశి కుమారి, వసంత మాధురి, సురేఖ, రేణుక, రాజయ్య బాలరాజు, వెనిల్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కార్డులు సకాలంలో జారీచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త :

దివ్యాంగుల ప్రతీ దరఖాస్తును నిబంధనల ప్రకారం పాదర్శకంగా పరిశీలించి కార్డులు సకాలంలో జారీచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ పట్టణంలోని జనరల్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో అమలవుతున్న సదరమ్ - యుడీఐడీ (యునిక్యూ డిసాబిలిటీ ఐడీ) కార్డుల విభాగం పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా యుడీఐడీ కార్డుల జారీకి సంబంధించిన దివ్యాంగుల నమోదు విధానం, సదరమ్ అంచనా పరీక్షలు, వైద్యుల ధృవీకరణ, డాక్యుమెంట్ల పరిశీలన, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, యుడీఐడీ నంబర్ జనరేషన్, కార్డుల ముద్రణ, పంపిణీ ప్రక్రియలను అదనపు కలెక్టర్ విపులంగా సమీక్షించారు. అలాగే విభాగంలో సేవలు పొందేందుకు వచ్చిన దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వేచిచూసే సమయం, కౌంటర్ల నిర్వహణ, సహాయక సిబ్బంది అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యుడీఐడీ కార్డు దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు కీలక ఆధారం. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం, పారదర్శకంగా పరిశీలించి, కార్డులు సకాలంలో జారీ చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న యుడీఐడీ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వృద్ధులు, మహిళలు తీవ్రమైన వైకల్యం కలిగిన దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనరల్ గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్, డీఆర్‌డీఓ, డీపీఎం (పెన్షన్లు), వైద్య అధికారులు సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి : ఎస్సై చిర్ర రమేష్‌బాబు



నెల్లికుదురు,డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన మహిళ విద్యుత్‌షాక్‌తో అనుమానస్పదంగా మృతి చెందినట్లుగా స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. సోమవారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన మహిళ మృతురాలు ఎస్‌కె జుబేదాబేగం (30) భర్త షరీఫ్ మేచరాజుపల్లి గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఆదివారం సాయిత్రం తన ఇంటి పక్కన గిన్నెలు తోమేచోట చీపిరితో ఊకుతుండగా ఎడమచేతికి విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందిందన్నారు. ఇది ఇలా ఉంటే గతంలో మృతురాలు జుబేదాబేగం భర్త షరీఫ్‌కు మధ్య గొడవల దృష్ట్యా భర్త,భర్త తల్లితండ్రులు విద్యుత్‌షాక్‌పెట్టి చంపి ఉంటారనే అనుమానం ఉందని మృతురాలు బాబాయి షర్మిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈనెల 27 28న ఫార్మసీ కాలేజ్ గోల్డెన్ జూబ్లీ సంబరాలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ గోల్డెన్ జూబిలీ సంబరాలు ఈనెల 27 - 28 తెదీలల్లో హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రం జ ం ం గ న ం న ట ట , దీనికిసంబందించిన ఆహ్వాన పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డికి అందచేసినట్టు, విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి తెలియ చేసారు. ఈ కార్యక్రవ ంంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ అరబిందో ఫార్మ డైరెక్టర్ ఎం.మదన్ మోహన్‌రెడ్డి, అతిథిగా యూనివర్సిటీ అఫ్ టెక్సాస్ డీన్ డాక్టర్ మన్సూర్‌ఖాన్, చీఫ్ ప్యాటర్న్‌గా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డిక్, ప్యాటర్న్‌గా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం విచేస్తారని, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొనాలని తెలిపారు.

**IN THE COURT OF SHRI.J.V.MUTHAL, DISTRICT JUDGE-4, CHANDRAPUR. (M.S)**

**R.C.A.No. 132/2012**

**Exh.No.**
**Pro.No.**
**F.F.05/01/2026**

Rajendrakant U.Sharma **(Appellant)**

**-Versus-**

Komalkar Narsingal & Others **(Respondent)**

To,

1) Kamalkar Narsingal, R/o. 06/07/138 Opp. Raipura Masjid, Hanamkonda, Distt. Warangal. (Telangana).
2) Yakub Madar Ahmed, R/o. 06/07/138 Opp. Raipura Masjid, Hanamkonda, Distt. Warangal. (Telangana).

WHEREAS, the above named applicant has made Claim Petition to this court. you are hereby summoned to appear in this Court in person or by pleader duly instructed, and able to answer all material questions relating to the case or who shall be accompanied by some person able to answer all such questions, on the date 05/01/2026 at 11-00 O'clock, to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the claim petition you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned the case will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Court this 20th day of August, 2025.

**Sd/- Assist. Superintendent (Judl.)**
**District Court, Chandrapur.**

# కాటారం వార్త

## ఎడ్లపల్లి సర్పంచ్‌గా జంగిడి శ్రీను ప్రమాణ స్వీకారం

**-పాల్గొన్న ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి**

మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ సర్పంచ్ గా జంగిడి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకార వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వార్డు సభ్యులు తో పాటు ఉపసర్పంచ్ గా వేల్పుల రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని శ్రీనివాస్ తెలిపారు.

## ఆదర్శప్రాయం శ్రీనివాస రామానుజన్ జీవితం..

**-బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి**

**-గురుకులంలో ఘనంగా రామానుజన్ 138వ జయంతి వేడుకలు**

**-గణిత ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్థానిక విద్యా సంస్థ తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో సోమవారం గణిత నిపుణులు శ్రీనివాస రామానుజన్ 138వ జన్మదిన పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి మాట్లాడుతూ..వారి యొక్క జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత నిపుణులని కొనియాడారు. అలాగే జిల్లా పరిషత్ హైస్కూల్ కాటారంలో జరిగిన మండల స్థాయి గణితము ప్రతిభా పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులు డి.సందీప్, బి.దిలీప్‌లను కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాపు, సంపత్, స్వప్న, సంతోష్, నరేష్, శ్రీనివాస్, పద్మ, రాజు, సర్దార్సింగ్ భూక్య రాజు, రజిత, పీడీ కుడిమేత మహేందర్, పిఇటి మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతా

**-చిదినేపల్లి పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటా..**

**-సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

**-గ్రామంలో ఘనంగా భారీ విజయోత్సవ ర్యాలీ**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతానని. చిదినేపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సర్పంచ్‌గా జగదీశ్వర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్‌గా జగదీశ్వర్ రెడ్డి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సచివాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేద మంత్రోచ్చరణల మధ్య ఆయన తన పదవిని చేపట్టారు. కాగా గ్రామానికి చెందిన ప్రముఖులు, అనుచరులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన చిదినేపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పాలకవర్గ సభ్యులతో కలిసి నెరవేరుస్తామని అన్నారు. చిదినేపల్లి గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో



నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మౌళిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో అడుగడుగున మహిళలు మంగళహారతులు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, చిదినేపల్లి గ్రామ పంచాయతీ ప్రజానీకం పాల్గొన్నారు.

## భారత కీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి రామానుజన్

**-మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య**

**-ఆదర్శ హైస్కూల్‌లో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు**

**-రామానుజన్ ఫార్ములాలతో అలరించిన విద్యార్థులు..**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో చేసిన ఆవిష్కరణలు నేటికీ ప్రపంచానికి ఆదర్శనీయం అని కాటారం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. సోమవారంకాటారంలోని ఆదర్శ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మ్యాథమెటికల్ సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు మ్యాథమెటిక్స్‌లో చిత్రపటాల ద్వారా ప్రిన్సిపుల్స్ సూత్రాల ద్వారా సైంటిస్ట్ శ్రీనివాస రామానుజన్ ఫార్ములాను ప్రదర్శించగా, వారి ప్రతిభను అభినందించారు. నేటి భావిభారత విద్యార్థినీ, విద్యార్థులు నాటి శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో ప్రపంచ చరిత్రలో భారత దేశ కీర్తి ప్రతిష్టను చాటడానికి పట్టుదలతో కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కార్తీక్ రావు, సిబ్బంది, విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగ కూడదు

**-సన్నరకం ధాన్యంకి బోనస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య**

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా సెంటర్ల వద్ద సౌకర్యాలు కల్పించడం జరిగిందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుమల-సమ్మయ్య అన్నారు. సోమవారందామెరకుంట, మల్లారం పిఏసిఎస్ సెంటర్‌ను సందర్శించి రైతుల సమస్యలను గుర్చి వాకాబు చేశారు. కాంటా విషయంలో మిల్లర్లు కటింగ్ పెడితే సహించేది లేదని తెలిపారు. సన్నధాన్యానికి ప్రభుత్వం బోనస్ అందిస్తుందని, రైతులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చైర్‌పర్సన్ తిరుమల-సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం రమేష్ రెడ్డి, గంట దేవదాసు, మహేష్, సురేందర్ తదితరులు వారితో పాటు ఉన్నారు.

## కొలువు దీరిన పాలకవర్గాలు

**-అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం**

మహాముత్తారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని 24గ్రామ పంచాయితీలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పాలకవర్గం ఆయా పంచాయతీలలో సోమవారం అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. అనంతరం వారికీ గెలుపొందిన పత్రాలను అందజేసి, పాలకవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధికారులు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**-మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి**

**-ఉపాధి హామీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్**

మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ రవికుమార్ పునః ప్రారంభించారు. అనంతరం ఆధార్ నమోదు కేంద్రాన్ని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జాతీయ ఉపాధి హామీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ సందర్శించి ఆధార్ కేంద్ర నిర్వాహకుడు నీలం సందీప్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆధార్ నమోదు, అప్డేట్ లాంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మల్కా సూర్య ప్రకాష్, మల్లారం మాజీ ఎంపిటిసి ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు పేరాల వెంకటేశ్వరరావు, రాగం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవ నా ప్రధాన ఆశయం

**-గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందడుగు**

**-గుండంరాజుపల్లి సర్పంచ్‌గా గునిగంటి కమలాకర్ ప్రమాణస్వీకారం**



చిన్నగూడూరు,జనవరి22,ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తూ ప్రజాసేవ నా ప్రధాన ఆశయం అని గుండంరాజుపల్లి నూతన సర్పంచ్ గునిగంటి కమలాకర్ అన్నారు. సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి తహశీల్దారు సంపత్ ఆధ్వర్యంలో గుండంరాజుపల్లి నూతన సర్పంచ్‌గా గునిగంటి కమలాకర్ ప్రమాణస్వీకారం చేశారు. యువ నాయకునిగా గ్రామ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన గునిగంటి కమలాకర్ ప్రజల నమ్మకంతో సర్పంచ్ పదవిని దక్కించుకన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎప్పుడు ముందుండే నాయకునిగా కమలాకర్‌కు మంచి పేరు ఉంది. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామస్థులు గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కమలాకర్ తనకు విద్య నేర్పిన గురువులు వీరన్న, డాక్టర్ నెహ్రునాయక్‌లకు పాదాభివందనాలు చేసి వారిని ఘనంగా సత్కరించారు.

-గ్రామాభివృద్ధే తొలి ప్రాధాన్యం: సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ గుడంరాజు పల్లిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మండలంలోని గుండంరాజుపల్లి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని నిజాయితీతో పారదర్శకంగా పాలన సాగిస్తానని హామి ఇవ్వగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## స్పెషల్ ఆఫీసర్‌కి గంగాదేవి పల్లెలో ఘనంగా సత్కారం

గీసుగొండ ప్రభాతవార్త:



నేడు గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని నిర్వహించడానికి విచ్చేసిన గీసుకొండ మండల మేజిస్ట్రేట్ ఎం డి రియాజుద్దిన్ గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక సన్మానం చేశారు.పాత పాలకవర్గం రద్దు అయిన తర్వాత గ్రామం యొక్క పరిపాలన ప్రత్యేక అధికారుల చేతిలో నడిచింది అనేది విధితమే.ఆ క్రమంలో వీరు గంగాదేవి పల్లె ఉత్తమ పంచాయతీ స్థానాన్ని కోల్పోకుండా అన్ని రంగాలలో అభివృద్ధి ఆకాంక్షి స్తూ గ్రామం పైన ప్రత్యేక శ్రద్ధను వహించి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి ఆ గ్రామ విలువలను కాపాడిండ్లని వారిని గ్రామ ప్రజలందరూ సంతోషంతో ,ఉత్సాహంతో, కోలాహలంతో, ప్రత్యేకంగా వారి యొక్క "పోర్ట్ రేట్ మెమొంటో"ను అందజేసి గ్రామ ప్రజలు రుణాన్ని తీర్చుకున్నారు. ఆ విధంగా గ్రామ ప్రజలు సత్కరించిన తీరును చూసి ఎమ్మార్వో గారు ఆనందోత్సవంతో పొంగిపోయారు. ఎమ్మార్వో నా వంతు బాధ్యతగా మీ గ్రామానికి ఎల్లవేళలా అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి నా వంతు కృషి నేను చేస్తానని ప్రమాణం చేశారు. వారు ఒక ఆఫీసర్ గా కాకుండా మా గ్రామ పౌరునిగా మాట్లాడిన తీరు మాకు చాలా ఆనందంగా అనిపించింది అని గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆకర్షణ ప్రమాణ స్వీకార ఉత్సవాని కంటే ఆనందంగా అనిపించింది.

## మచ్చాపురంలో ఘనంగా నూతన సర్పంచ్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**మచ్చాపురం ప్రగతికి బాటలు వేయాలి**

**మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు**

గీసుగొండ ప్రభాతవార్త.



మచ్చాపురం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా" బోడకుంట్ల మానస ప్రకాష్ " అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు గీసుకొండ మాజీ జెడ్పిటిసి పోలీసు ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై, నూతన సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి: ధర్మారావు. ఈ సందర్భంగా పోలీసు ధర్మారావు మాట్లాడుతూ.. "గ్రామస్తులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మచ్చాపురం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి. రాజకీయాలకు అతీతంగా ఊరి బాగు కోసం అందరూ కలిసి పనిచేయాలి. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి, మచ్చాపురాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి" అని సూచించారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ప్రజల సేవలోనే నా సంతోషం: సర్పంచ్: మానస ప్రకాష్.అనంతరం సర్పంచ్ మానస మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. గ్రామ అభివృద్ధియే నా మొదటి లక్ష్యం. ప్రతి సమస్యను ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకుంటాను. అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సర్పంచ్‌ను, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్22,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని ఏటిగడ్డతండాలో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారుచేస్తున్నారనే సమాచారం మేరకు ఆకస్మిక దాడులు చేసినట్లు తెలిపారు. తండాకు చెందిన బానోత్ మోహన్ అనే వ్యక్తి నుండి ఐదు లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 200లీటర్ల బెల్లం పానకాన్ని, సామాగ్రిని ద్వంసం చేశామన్నారు. గ్రామంలో గుడుంబా తయారుచేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై ప్రశాంత్‌బాబు, పోలీస్ సిబ్బంది రాంబాబు, రఘురామ్, సురేష్‌లు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణను అరికట్టాలి

నల్లబెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఆక్రమణకు గురవుతున్న చెరువులను కాపాడి ఆక్రమణ చేస్తున్న వ్యక్తుల ఆగడాలను అరికట్టాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్థానికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మండల కేంద్రం సమీపంలో ఉన్న రేవులకుంట చెరువుతోపాటు మండలంలోని ముచింపుల దస్తగిరి పల్లె నల్లబెల్లి మండల కేంద్ర శివారులో ఉన్న వెంకటపాలెం చెరువు కొంతమంది వ్యక్తుల ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైందని దీంతో ఆ చెరువుల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఆక్రమణకు గురైన చెరువులను కాపాడి ఆయకట్ట రైతుల వ్యవసాయ సాగునీరు అందించే విధంగా చూడాలని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఆక్రమణకు గురైన చెరువులను కాపాడాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గిర్ధవర్ మాడ సంపత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బత్తిని మహేష్. మాసంపల్లి అఖిల్. వైనాల జంపయ్య. కోల లింగయ్. బూస కుమారస్వామి. పరికి త్యాగరాజు. మేకల మోహన్. తదితరులున్నారు.

## బాధ్యతగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు

**మార్కెట్ చైర్మన్ పాలాయి**

చెన్నారావుపేట,డిసెంబర్ 22, ప్రభాతవార్త

ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా ప్రతినిధులు బాధ్యతగా పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు మండలంలోని కోనాపురం గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు సందర్భంగా చైర్మన్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ గ్రామానికి సర్పంచ్ గా చేయడం కత్తి మీద సాము లాంటిది అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు పనితీరును పట్టే పదవికి మరింత గుర్తింపు వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ మైదాన్ రాకేష, ఉప సర్పంచ్ మండల నరసింహ రాములు, ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లెపు రాజశేఖర్, పురం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## వంచనగిరి సర్పంచ్‌గా ఘన విజయం

**కమల-బిక్షపతి దంపతులకు ఎమ్మార్పీఎస్ సన్మానం**

గీసుకొండ ప్రభాతవార్త.



గీసుకొండ మండలం వంచనగిరి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన కొమ్ముల కమల- బిక్షపతి దంపతులను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమ్మిండ్ల క్లెమెంట్ మాదిగ దంపతులకు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లెమెంట్ మాదిగ మాట్లాడుతూ వంచనగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ గ్రామాన్ని విజయపథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, దుగ్గొండి మండల అధ్యక్షులు గూడెపు అమరేందర్, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, గీసుకొండ మండల అధ్యక్షులు బరిగల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, డిసెంబర్ 22,ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లబెల్లి మండల కమిటీ ఎన్నికల ప్రక్రియ సోమవారం జరిగింది. ఈ సంఘం మండల అధ్యక్షులుగా ఎస్జిటి ప్రాథమిక పాఠశాల రంగాపురంలో పనిచేస్తున్న ఎడవెల్లి రాజిరెడ్డి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా యుపిఎస్ కన్నారావుపేట లాంగ్వేజ్ పండిట్ గొండి అశోక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొలిపాక శంకరయ్య, ఉపాధ్యక్షురాలుగా దేవరకొండ శ్రీలత, కోశాధికారిగా నల్లెల యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నిక ప్రక్రియను రాష్ట్ర కమిటీ సభ్యురాలు మర్రి అన్నాదేవి, జిల్లా కోశాధికారి రావూఫ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు సంతోష్, బుచ్చన్న,సుల్తానా, మురళీధర్, రవీందర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు వారి ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేడారంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.





మేడారం సమ్మక్క సారమ్మ దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఆలయ గద్దెల రాతి స్తంభాల ఆర్కిటెక్చర్ శివ నాగిరెడ్డి రాతి స్తంభాల పై భాగంలో అమర్చబడే రాతి చిహ్నాల వివరాలను కలెక్టర్ కి వివరించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , రాతి స్తంభాల నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత గుత్తేదారులను అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ములుగు వార్త

## నేడు మేడారానికి పొంగులేటి రాక

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

మేడారం జాతర అభివృద్ధి పనులను పరిశీలించడానికి నేడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన, మహా జాతర 2026 ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

## సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన ల్యాద శామ్ రావు

**అట్టహాసంగా మల్లంపల్లి గ్రామ**

**పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఉత్సవం**

**ఉప సర్పంచ్ గా కంచం సురేష్**

మల్లంపల్లి ప్రభాతవార్త,



ములుగు జిల్లాలో నూతన మండలం జెడి మల్లంపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన ల్యాద శ్యామ్ రావు,ఉపసర్పంచ్ కంచం సురేష్ తో పాటు,గ్రామ వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.మల్లంపల్లి ఎంపీడీవో ఎండి రహీముద్దీన్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు నూతన వార్డ్ నెంబర్లతో ప్రమాణస్వీకారాన్ని నిర్వహించిగా నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జేడీ మల్లంపల్లి నూతన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించిన మల్లంపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిధులు తీసుకువస్తూ మల్లంపల్లి గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు.నూతన మండల కేంద్రంలో పరిపాలన వ్యవస్థలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్,ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతోపాటు,శాశ్వత ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు,దేవాలయం నిర్మిస్తామన్నారు.మండల కేంద్రంలో స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## చెరువులో పడి ఒకరు మృతి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు చెరువు లో పడి వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎల్లావుల చేరాలు (60) మృతి చెందిన సంఘటన గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎల్లావుల చేరాలు మేకలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నెల 21న గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో దహన సంస్కారాల నిమిత్తం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చేరాలు చెరువులో స్నానం చేసేందుకు దిగడంతో ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. విషయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు నీట మునిగిన చేరాలను వెతుకులాడేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించడంతోపాటు రిస్కి టీమును పిలిపించి నీట మునిగిన చేరాలు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మృతుడు చేరాలికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా చేరాలు కుమార్తెలకు వివాహం అయింది . బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు.

## వార్త కథనానికి స్పందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలో క్యాంప గోడౌన్ పై చర్యలు తీసుకున్న అధికారులు. గడువు ముగిసిన క్యాంపా కూల్ డ్రింక్స్ గురించి 21/12/2025న వార్తా, ఆంధ్రప్రభ, నవ తెలంగాణ, పత్రికలలో ప్రచురించబడిన ప్రతికూల వార్తలు.సమర్పణ పరీక్ష,రిజిస్ట్.రిఫరెన్స్ ,స్థానిక మీడియా మరియు వాట్స్ యాప్ సందేశం నుండి ఫిర్యాదు అందింది.పైన పేర్కొన్న విషయానికి సంబంధించి, ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలంలో క్యాంపా పానీయాల గడువు ముగిసిన ఉత్పత్తుల గురించి 21/12/2025న వార్త దినపత్రికలో ఒక కథనం ప్రచురించబడిందని సమర్పించబడింది.దీనికి సంబంధించి ములుగు జిల్లా ఆహార భద్రతా అధికారి ఐ సి, ఆర్ఎస్ ఎంటర్ప్రైజెస్ ఇతర సంస్థలలో తనిఖీ చేశారు.చిన్న సంస్థలలో కొన్ని గడువు ముగిసిన ఉత్పత్తులు కనుగొనబడ్డాయి మరియు విస్మరించబడ్డాయి.చిన్న సంస్థలలో గమనించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.ప్రవేశ స్థలంలో లైసెన్స్ ప్రదర్శించబడలేదు.రిఫ్రిజిరేటర్ కోసం ఉష్ణోగ్రత నియంత్రణ లేదు.హర్ష బటర్ మిల్క్,రాస్ కిక్, బిఎఫ్ పాప్డి,కుర్కురే గ్రీన్,టాటా సోల్ఫుల్ రాగి బైట్స్ వంటి గడువు ముగిసిన ఆహార పదార్థాలు కనుగొనబడ్డాయి మరియు విస్మరించబడ్డాయి.ఆ తర్వాత నఎన్ఫోర్స్మెంట్ నమూనాలను తీసుకొని విశ్లేషణ కోసం హైదరాబాద్లోని నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబ్స్ కు పంపినాము.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

**రాఘవపట్నం సర్పంచ్ కోరం రామ్మోహన్.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

ప్రజా సంక్షేమము పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని రాఘవపట్నం నూతన సర్పంచి కోరం రామ్మోహన్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రామ్మోహన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం రామ్మోహన్ ప్రజలతో మాట్లాడుతూ,మంత్రి సీతక్క ఆండ దండలతో ఆర్థిక సహకారాలతో గ్రామపంచాయతీ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు. మోడల్ విలేజ్ గా రాఘవపట్నం గుర్తింపు రావడం మన అందరి అదృష్టమని అన్నారు. జీవితకాలం మనం మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సీతక్క అండదండలతో రాఘవపట్నం గ్రామాన్ని అన్ని గ్రామాల కంటే ఆర్థిక పదంలో అభివృద్ధిలో ముందు చూద్దామని అందుకు ప్రజల సహాయ సహకారాలు చాలా అవసరమని సీనియర్ల సూచనలు కూడా పాటిస్తానని అన్నారు.



## ప్రజావాణి ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.




ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08, గృహ నిర్మాణ శాఖకు 04, పెన్షన్ 06, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం పైనుండి పడి వృద్ధురాలు మృతి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ద్విచక్ర వాహనం పైనుండి పడి జవహర్ నగర్ గ్రామానికి చెందిన త్రికోవెల సుశీల(65) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఘటన వివరాల్లోకి వెళితే.. త్రికోవెల వేణునాధం(24) తన యువకుడు తన ద్విచక్ర వాహనం పై అతని నానమ్మ అయిన త్రికోవెల సుశీల నల్లబెల్లిలోని ఓ కార్యక్రమంకు హాజరు అయ్యి తిరిగి వస్తుండగా జకారం గ్రామ శివారులోని ఏబీఎస్ ఇటుక బట్టి సమీపంలో తనకు తానుగా క్రింద పడి పోవడం జరిగింది. అది గమనించిన జాకారం గ్రామస్తులు వెంటనే 108 కు సంచారం అందించగా ములుగు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స కు తరలించారు. తలకు గాయం అయ్యి తీవ్ర రక్తస్రావం జరగగా వెంటనే ఎంజీఎం తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ప్రమాదంలో గాయపడ్డ సుశీల మరణించింది.మృతురాలి బంధువులు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్టుములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# నాడు అడివిలో అన్న, నేడు జనంలో సాంబన్న

**పేద ప్రజల గుండె చప్పుడు సాంబ్న.**

**ఉద్యమ నాయకునికి స్వాగతం సుస్వాగతం**

గోవిందరావుపేట ప్రభాతవార్త

40 సంవత్సరాల ఉద్యమ పోరాట ఫలితం కామ్రేడ్ కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ నేడు తన స్వగ్రామమైన మొద్దుల గూడెం వేంచేస్తున్నారు. మండల ప్రజానీకానికి ఇది సంతోషకరమైన రోజుగా పరిగణిస్తున్నారు. గత పరిపాలనలో మండలంలో న్యాయం జరగాలంటే ఆజాద్ ను ఆశ్రయించేవారు. స్థానిక ప్రజలు ఇప్పుడు పోలీస్ స్టేషన్ లు న్యాయం కోసం ఆశ్రయిస్తున్నారు. 40 ఏళ్ల క్రితం పీపుల్స్ వారు చేసిందే న్యాయం. అక్రమార్కులకు ఆ రోజుల్లో ఉచ్చపడేది. పీపుల్స్ వార్ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మిన సాంబయ్య నాటి నుండి నేటి వరకు నమ్మిన సిద్ధాంతాల కోసం మావోయిస్టు పార్టీలో కొనసాగారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా మారిన స్థితిగతుల నేపథ్యంలో జనజీవన స్రవంతిలో చేరారనరూ మంగళవారం సాంబయ్య తన స్వగ్రామమైన ముద్దులగూడెం సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ప్రభుత్వ ఏర్పాటు చేసింది. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో స్థానిక ప్రభుత్వం మాజీ లకు చోటు కల్పిస్తుందన్న నేపథ్యంలో సాంబయ్య తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా అవకాశం కల్పిస్తే సాంబయ్యకు మండల వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టే అవకాశం ఉంది. మొత్తానికి మండలంలో సాంబయ్య ఆగమనం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మండల




ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా సాంబయ్య నిలిచారు. పోడు భూములు , పోడు భూములకు పట్టాలు తదితర అంశాలలో సాంబయ్య ఉద్యమ ప్రస్థానం నుండి కీలక పాత్ర పోషించారు. నేడు మండలంలోని సామాన్య ప్రజలు సైతం పోడు భూములు సాగు చేసుకుంటున్నారటే అది సాంబయ్య చలవే అని చెప్పుకునే వాళ్ళు వేల సంఖ్యలో ఉన్నారు. ఆనాడు ఆయన ధనంలో ఉన్నారు కాబట్టే ప్రజలకు బలం పెరిగింది. ఆ ప్రజా బలాన్ని సాంబయ్య నేడు ఎలా వినియోగించుకుంటారు అనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. ప్రజా వేదికగా సాంబయ్య ప్రసంగం కోసం మండల ప్రజలు వేయికళ్లతో నిరీక్షి స్తున్నారు.

## ఏటూరునాగారం వార్త

## వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచుగా డర్రా రమ్య

వెంకటాపురం,ప్రభాతవార్త



అభివృద్దే దేయంగా గ్రామ పంచాయితీ ప్రజలకు పరిపాలన అందిస్తామని సర్పంచ్ డర్రా రమ్య అన్నారు. వి ఆర్ కె పురం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నిక న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ను సంబంధిత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరనికి పెద్ద పీట వేయనున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. నూతనంగా ఎన్ని కై న ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలు పంచాయితీ కార్యాలయానికి చేరుకొని అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడబలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్రా దామోదర్, మల్లి ఖార్జున్, మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, మల్లయ్య, ఆదినారాయణ, ఎల్లయ్య, మోహన్ రావు, శివాజీ, నాగేశ్వరరావు, శ్రీను పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసేవయే మా లక్ష్యం

**కేంద్ర రాష్ట ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కాకుండా**

**ప్రజాసంక్షేమానికి ఉపయోగిస్తాం**

**పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడు తా**

**ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా**

**ప్రమాణ స్వీకార మహోత్సవంలోసర్పంచ్ కాకుల మర్రి శ్రీలత**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 22:



మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ,వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు ,కార్యకర్తలు ఒడవాడ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు డప్పు చప్పులతో కోలాటాలతో నృత్యాలతో భారీ జన సమూహము నడుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచిగా కా కుల మర్రి శ్రీలత సోమవారం పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ నూతన సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ నూతన సర్పంచి శ్రీలతచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచ్ గా పర్వతాల ఎల్లయ్య ప్రమాణస్వీకారం చేయగా అనంతరం 16 వార్డులకు చెందిన వార్డు సభ్యులను ఎంపీడీవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ ప్రజాసేవయే మా లక్ష ్యం అని, కేంద్ర రాష్ట ప్రభుత్వాన్నిధులను దుర్వినియోగం కాకుండా ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తామని అన్నారు. పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. ఈ ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో, ప్రేమాభిమానాలతో గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ప్రజా సేవలో అంకితభావంతో సుపరిపాలన అందిస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గజమాలతో నూతన సర్పంచ్ శ్రీలతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్షీ ్మనరసింహారావు (లక్ష ్మణ్ బాబు), మాజీ సర్పంచ్ చక్రధర్ రావు, డాక్టర్ వరప్రసాద్, కాకులమర్రి ప్రదీప్ రావు, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి ,తాడూరి రఘు, సిద్ధంశెట్టి లక్ష ్మణరావు, వలి బాబా, ఖజా పాషా, కుమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, ఎగ్గ డి కోటయ్య ,జాడి బోజారావు, రామ్ నర్స య్య, గండేపల్లి నర్స య్య, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోరంచపల్లి వాగులో వరదల విపత్తు మాక్ డ్రిల్

**-పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రక్షణ విధానాలపై ప్రజలకు అవగాహన**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



విపత్తుల నిర్వహణపై మోరంచపల్లి వాగులో మాక్ డ్రిల్ నిర్వహావరదల వంటి విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) ఆదేశాల మేరకు సోమవారం మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సి న రక్షణ చర్యలపై సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా పర్యవేక్షి ంచారు. భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను, పశువులను సురక్షి తంగా రక్షి ంచే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించే విధానాలను మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ పాల్గొని సహాయక చర్యలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్షి ్మ, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సి పల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్నవరంలో నూతన శకానికి నాంది పలుకుదాం

**బానోత్ సీతారాం నాయక్ లక్నవరం సర్పంచ్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



లక్నవరం గ్రామపంచాయతీలో ప్రజల సహకారంతో నూతన శకానికి నాంది పలుకుదామని సర్పంచ్ బానోతు సీతారాం నాయక్ అన్నారు. సోమవారం దుంపలగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగారంగ వైభవంగా సీతారాం నాయక్ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సీతారాం నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకము అభిమానం ఉంచి ఎన్నుకున్న ప్రజలకు ప్రజా సమస్యలు నా సమస్యలుగా పరిగణించి నిర్విరామంగా నిరంతరాయంగా కృషిచేసి పరిష్కరిస్తానన్నారు. కులము మతము రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అజెండాగా ముందుకు పోదామని అన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామ సర్పంచి ననుమాస కరుణాకర్ ను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి నూతన సర్పంచ్ గా కరుణాకర్ ప్రమాణ స్వీకార అనంతరం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్, ఎస్ఎస్సీస్సీ 199596 బ్యాచ్ మిత్రబృందం కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తోటి మిత్రుడు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని గ్రామాన్ని మరో గంగదేవిపల్లి లాగా ఆదర్శవంత గ్రామం లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మిత్రులు కుండే కుమారస్వామి, వరంగంటి సంతోష్ కుమార్, సంకటి రాజేంద్రప్రసాద్, దొంతి మంజుల, దొంతి సంతోష్ కుమార్, బొంత రాజు, మేకల సుధా, చెవ్వ శారద, విజయ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభ్నుత్వ పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఆల్ ఇండియా పెన్షనర్ల ఫెడరేషన్ చైర్మన్, సెక్రటరీ జనరల్ ఆర్.ఎస్. శర్మ**

**డిసెంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సోమవారం 22 డిసెంబర్ 2025 న ఎస్.జి.పి.ఏ.టి. హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి అధ్యక్షతన నూతన మీటింగ్ హాలు ప్రారంభోత్సవం, 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సమావేశంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ జాతీయ చైర్మన్ ఆర్.ఎస్.శర్మ, సెక్రటరీ జనరల్ డి. సుధాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మార్చి 2025 లో పార్లమెంటులో ఆమోదింప చేసుకున్న పెన్షన్ వెలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా 1982 లో వై.వి.చంద్రచూడ్, ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం డి.ఎస్.నకార వేసిన కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పొందుతున్న ప్రయోజనాలన్నీ కూడా 112026 నుండి ఈ చట్టం ప్రకారము వర్తించవు అనే చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించుకోవడం చాలా దుర్మార్గమని ఆ చట్టాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం కనుక అమలైనట్లయితే 31 డిసెంబర్ 2025 వరకు పెన్షనర్లు పొందుతున్న సదుపాయాలు భవిష్యత్తులో పెన్షనుదారులకు పిఆర్సి కానీ డి.ఏ.లు కాని వర్తించవు. కాబట్టి ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వారికి న్యాయంగా రావలసిన రిటైర్మెంట్ బకాయిలు జిపిఎఫ్, జిఐఎస్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్కాష్మెంట్ లీవులు, సరెండర్ లీవులు, పి.ఆర్.సి.2020 ఏరియర్స్, డి.ఏ బకాయిలు అన్నింటిని



వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రిటైర్మెంట్ బకాయిలు అందక అప్పుల బాధతో బ్యాంకు రుణాలు చెల్లించలేక, మానసిక వ్యధతో, మానసికంగా కృంగిపోయి అనారోగ్యంతో దాదాపుగా 35 మంది పెన్షనర్లు చనిపోవడం బాధాకరమని కాబట్టి ప్రభుత్వం పెన్షనర్ల పైన దయతలిచి వెంటనే రిటైర్మెంట్ బకాయిలన్నింటిని చెల్లించాలని ఆ విషయంలో పాల్గొన్న పాల్గొన్న జాతీయ, రాష్ట్ర నాయకులందరూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.పి.ఏ.టి. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.రాజేంద్ర బాబు, ఎం.వి. నర్సింగారావు, సత్య దేవ్ సింగ్ అధ్యక్షులు ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఉత్తర ప్రదేశ్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జే.ఏ.సి. సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు జి. వీరస్వామి, వి.రామ్ మనోహర్,టీ. పురుషోత్తం, కే.సుధీర్ బాబు,అతిథులుగా ఏ.శ్రీనివాస్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ హనుమకొండ,టి. రాఘవరెడ్డి రీజినల్ ఆఫీసర్ ఆర్ అండ్ బి, కె. జనార్దన్ రెడ్డి రిటైర్డ్ సి.ఈ. ఆర్ అండ్ బి లతో పాటు ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎల్. ప్రకాష్, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, ఆర్థిక కార్యదర్శి సూర్య ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సింగారెడ్డి, సత్యనారాయణ, రమేష్ జ్యోతి రమణి, రాధ, ఎల్. ప్రభాకర్ రెడ్డి, కె. దేవదాసు, వెంకటేశ్వర్లు, పి.రాజిరెడ్డి తదితరులు 600 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.




## పింగిళి డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా నేషనల్ మ్యాథమ్యాటిక్స్ డే

**ప్రభాత వార్తా సుబేదారి:**

వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ 138 జన్మదిన వేడుకలు కళాశాల గణిత శాస్త్రం మరియు స్టాటిస్టిక్స్ విభాగాల ఆధిపతి డా.బి.మాధవిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ హెచ్ వో డి డా. జె.శ్రీనివాస్అతిథిగా విశ్రాంత మ్యాథ మాటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వి.శ్రీనివాస్ విచ్చేసి గణిత శాస్త్ర ప్రాధాన్యతను, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను వివరించారు.సుడోకు,పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. అతిథులను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎస్.మధు,అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ,అధ్యాపకులు పి.డి.సుజాత, డా.పి.శ్రీనివాస్ రెడ్డి,డా.పి. అరుణ,బి.కృష్ణ, కె. రాజ్ కుమార్,డా.సామ్యూల్ ప్రవీణ్ కుమార్,డా.సువర్ణ,డా.జ్యోతి,డా. పి.పద్మ,డా.యుగంధర్, రామ్ రెడ్డి, రమేష్ కుమార్, విభాగాధిపతులు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కరాటేలో బంగారు పతకాలుసాధించిన సెయింట్ ఆంథోనీ విద్యార్థులు

**ధర్మసాగర్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త):**



అంతరాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్ సికోకై షిటో రియో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని గిరిజన భవన్ లో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీలలో సెయింట్ ఆంథోనీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరుణాపురం చిన్న పెండ్యాల బ్రాంచ్ కు చెందిన 19 మంది విద్యార్థులు కరాటే పోటీలో పాల్గొన్నారు.వారిలో ముగ్గురు విద్యార్థులు బంగారు పథకాలు 16 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించారు.అంతర్ రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజారపు ప్రభుదేవ్ డైరెక్టర్ అనూష ప్రిన్సిపల్ వేల్పుల అశోక్ విద్యార్థులను అభినందించారు.

## బాలు నాయక్ తండా సర్పంచ్ నీ సన్మానించిన ఎంపీ బలరాం నాయక్

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22**



బాలు నాయక్ తండా గ్రామపంచాయతీనీ అన్ని రంగా లలో అభివృద్ధి చేస్తాభూక్యా శ్రీదేవి సమ్మర్యాయపర్తి మండలం,బాలు నాయక్ తండా ,బాలు నాయక్ తండా గ్రామపం చాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగాజరిగి ంది,గ్రావ ుపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా శ్రీదేవిసమ్మయ్య మరియు వార్డు సభ్యులు,ప్రమాణస్వీకారం చేశారు.

అనంతరం మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య బావగారు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ నూతన సర్పంచ్ భూక్యా శ్రీదేవిసమ్మయ్య దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు,ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసీ రాయపర్తి మండలంలో గ్రామపంచాయతీనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## కేవలం జాతర కోసమే టెంపరరీ ఔట్సోర్సింగ్ కండక్టర్ నియమాకాలు

**ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

**డిసెంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:మేడారం జాతర సందర్భంగా కొంతమంది కండక్టర్లు అవసరం ఉండటంతో ఆర్టీసీలో కండక్టర్ల ను ఔట్సోర్సింగ్ విధానం పై నియామకం చేపట్టాలని యాజమాన్యం నిర్ణయించి ఔట్సోర్సింగ్ ఏజెంట్ల ద్వారా రిక్రూట్మెంట్ చేయమని బస్సు భవన్ నుండి వచ్చిన ఆదేశాల మేరకే తాత్కాలికంగా కేవలం రెండు నెలల కొరకే తాత్కాలిక ప్రాతిపదికన రిక్రూట్మెంట్ చేపడుతున్నామని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. కాబట్టి నిరుద్యోగులు తాత్కాలిక నిమాకాలుగా గుర్తించి ఎటువంటి ప్రలోభాలకు లొంగ వద్దని ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డిమాండ్ చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వాలని తెలియజేశారు. అయితే నేటి వరకు ఏ కాంట్రాక్ట్ ఏజెంట్ కి ఔట్సోర్సింగ్ ద్వారా కండక్టర్ రిక్రూట్మెంట్ పర్మిషన్ ఇవ్వలేదని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త కు తెలియజేశారు. ఔట్సోర్సింగ్ కండక్టర్ నియమాకంలో ఏజెంట్లు నిరుద్యోగురించి భారీ మొత్తంలో ముడుపులు డిమాండ్ చేస్తున్నారని ప్రభాతవార్త రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా నిరుద్యోగులు ఎవరు ఔట్సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాల్లో ఎటువంటి ప్రలోభాలు గురికావద్దని కేవలం జాతర కొరకే రెండు నెలల కాల పరిమితితో నియమాకాలు చేపడుతున్నామని, టెంపరరీగానే ఏజెంట్ల ద్వారా నియమిస్తున్నామని అన్నారు. నిరుద్యోగుల నుంచి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఆర్టీసీ యాజమాన్యానికి వారికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. కాబట్టి నిరుద్యోగులు ప్రలోభాలకు లొంగి డబ్బులు ఇవ్వవద్దని కేవలం రెండు నెలల కొరకు తాత్కాలిక నియమాకాలు చేపడుతున్నామని అన్నారు.

## రైల్వే చిల్డ్రన్స్ పార్క్ లో క్రిస్మస్ వేడుకలు

**కాజీపేట్ డిసెంబర్22(ప్రభాతవార్త)**

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 47 వ డివిజన్ రైల్వే చిల్డ్రన్స్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఐ.ఎన్.టి.యు.సి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు,అనుకాంత్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.డబ్ల్యూ.సి చైర్పర్సన్ వరంగల్ వసుధ 63వ డివిజన్ కార్పొరేటర్,విజయ్ శ్రీ సయ్యద్ రజాలి పాల్గొని మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి గెలిచిన వారికి చీరలు బహుకరించిన ముఖ్య అతిథులు క్రిస్మస్ కేక్ కట్ చేసి మహిళలకు క్రిస్మస్,న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి

## సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మాచర్ల జ్యోతి ఏలియా

**ధర్మసాగర్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా మాచర్ల జ్యోతి ఏలియా సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య హాజరై నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో సమగ్ర గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తానని తెలిపారు. తాగునీరు పారిశుధ్యం రహదారులు వీధిదీపాలు వంటి మోలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని విద్య ఆరోగ్య రంగాల బలోపేతం నిరుపేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైస్ అండ్ గ్లోరీ స్కూల్ ఆఫ్ లర్నింగ్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ధర్మసాగర్ డిసెంబర్ 22 ( ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గల ప్రైస్ అండ్ గ్లోరీ పాఠశాలలో డిసెంబర్ 22 గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ గణిత ప్రాజెక్టులకు గైడులుగా విద్యార్థిని విద్యార్థినులకు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించారు.విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ఈ గణిత ప్రాజెక్టులు ఎంతో వైవిద్యంగా చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డేవిడ్ కమలాకర్ వాసవి ఆశాజ్యోతి జ్యోతి రజిత శిరీష దివ్య తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**గీసుగొండ ప్రభాతవార్త**

గీసుగొండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచిగా ఎన్నికైన" వీరగోని రాజకుమార్," ఉప సర్పంచిగా కోట ప్రమోద్ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్ వీరగోని రాజకుమార్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడద,



వీధి కుక్కల సమస్యను పూర్తిగా నివారించేందుకు వారం రోజుల లోపు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు చేస్తామని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్య వంటి మోలిక సదుపాయాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. అలాగే, ప్రమాణస్వీకారోత్సవానికి ప్రతిపక్ష వార్డు సభ్యులు హాజరుకాకపోవడం బాధాకరమని సర్పంచ్ వ్యాఖ్యానించారు. గ్రామ అభివృద్ధి రాజకీయాలకు అతీతమని ఎలాంటి ద్వేషాలు లేకుండా అన్ని వార్డుల సభ్యులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే గీసుకొండ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఉప సర్పంచ్ కోట ప్రమోద్ మాట్లాడుతూ, సర్పంచ్‌తో సమన్వయంతో పనిచేస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల సభ్యులు, టీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తుల కోసం భోజన ఏర్పాట్లు చేశారు. నూతన పాలకవర్గం ఆతిథ్యంతో కార్యక్రమం సంతోషంగా ముగిసింది. నూతన నాయకత్వంతో గీసుకొండ గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# మరియాపురం సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**గీసుగొండ ప్రభాతవార్త.**

గీసుకొండ మండలంలోని మరియాపురం గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ఎంపీడీవో ఆధ్వర్యంలో "సర్పంచ్ తిరుమల్ రెడ్డి అర్పిత దిలీప్ రెడ్డి, ఉప సర్పంచ్ శివ, వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణం స్వీకారము చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాజీ ఎంపిటిసి పోలేపాక సుమన్ గొర్రెకుంట, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. సర్పంచ్ తిరుమలరెడ్డి అర్పిత దిలీప్ రెడ్డి ప్రసంగంలో, "మా గ్రామం గతంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఈ గుర్తింపును తిరిగి సాధిస్తూ, మరియాపురాన్ని మరింత అభివృద్ధి పథములో నడిపించడమే నా ప్రధాన




లక్ష్యం అని గ్రామంలోని సమస్యలను పరిష్కరించి, పట్టణాల స్థాయిలో అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మద్దతుతో గ్రామాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తానని అన్నారు. ప్రమాణస్వీకారం కార్యక్రమం గ్రామస్థాయి అభివృద్ధికి కొత్త దశగా భావించబడుతోంది. కొత్త పాలకవర్గం స్థానిక సమస్యలను తక్షణ పరిష్కరించి, ప్రజల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావాలు వ్యక్తం అయ్యాయి.

# గంగాదేవి పల్లె గ్రామ నూతన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం

## సర్పంచిగా కూసం స్వరూప, ఉప సర్పంచ్ గా మేడిద ప్రశాంత్

**గీసుగొండ డిసెంబర్ 22 ప్రభాతవార్త.**

గీసుగొండ మండలంలోని గంగాదేవి పల్లె గ్రామము నేడు నూతన పాలకవర్గంతో కొలువుదీరింది . గ్రామ సర్పంచ్ గా కూసం స్వరూప రమేష్ , ఉపసర్పంచిగా మేడిద ప్రశాంత్ ప్రమాణస్వీకారం చేశారు. వార్డ్ మెంబర్లుగా: కన్నె లింగమూర్తి ,పెండ్లి కొమురెల్లి ,గోనెరమ ,గూడ మంజుల ,పెండ్లి స్వరూప ,కొడారి కవిత ,నల్ల రాజ్ కుమార్. పైవారు వార్డు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ నూతన గ్రామ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించడానికి గీసుకొండ మండల మెజిస్ట్రేట్ "ఎండీ రియాజుద్దీన్" స్పెషల్ ఆఫీసర్ గా వచ్చి ప్రమాణ స్వీకారం చేయించారు. వీరికి సహాయంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమ్యశ్రీ ఉన్నారు. ఈరోజు స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన గీసుకొండ మండల అధికారికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఏంటంటే గంగాదేవి పల్లి గ్రామము తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరునటువంటి విషయం అందరికీ తెలిసిందే జాతీయస్థాయిలో కూడా అందరికీ తెలిసిన గ్రామం ఇది ఆ పేరును కాపాడడానికి పాత పాలకవర్గం రద్దయిన తర్వాత రెండు సంవత్సరాల కాలం ప్రత్యేక



ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పరిపాలన జరిగింది . కాబట్టి గంగాదేవి పల్లె గౌరవాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేశాడని వారికి చేదోడుగా గ్రామపంచాయతీ సెక్రటరీ ఉన్నారని ఆ గ్రామ ప్రజలు వారిని ప్రశంసించారు. నేడు నూతనంగా ప్రథమ పౌరురాలుగా బాధ్యతలు చేపట్టిన "కోసం స్వరూప రమేష్ "మాట్లాడుతూ నేను నా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని నా పాలకవర్గంతో సమన్వయంతో నడుచుకుంటూ వారి సలహాలతో గ్రామ ప్రజల సూచనలతో ఎవరికీ ఎలాంటి సమస్యలు ఎదురైనా ని , నా బేధము లేకుండా సత్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా నన్ను ఈ స్థానంలో కూర్చోబెట్టినటువంటి నా గ్రామ ప్రజలందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేసుకుంటాను మీరు ఇచ్చినటువంటి ఈ గౌరవాన్ని ఎల్లవేళలా కాపాడుకుంటానని రాత్రి పగలు మీకోసమే మీ సేవలోనే నిమగ్నమై ఉంటానని ప్రమాణం చేస్తున్నాను. నా ఈ ప్రయాణంలో నాకు ఎల్లవేళలా నా గ్రామ ప్రజలు సహకరించాలని ప్రత్యేకంగా మనసారా కోరుకుంటున్నాను. అదేవిధంగా ఉపసర్పంచ్ ప్రశాంత్ మాట్లాడుతూ నా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ మన గ్రామ పేరును కాపాడుతానని నా ప్రజల యొక్క మనోభావాలను సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు మాటిచ్చారు. మిగతా వార్డు సభ్యులు అందరూ కూడా గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం అందరం కలిసి కట్టుగా సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు ఎల్లవేళలా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతామని మన గ్రామ గౌరవాన్ని జాతీయ స్థాయిలో అదే విధంగా నిలబెడతామని ప్రజలకు విన్నవించారు. గంగాదేవి పల్లె గ్రామ ప్రత్యేకత: ఈ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవంలో గత పాలకవర్గం పాల్గొనడం ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొనడం మాజీ సర్పంచి నూతన పాలకవర్గాన్ని, సన్మానించడం ఒక విశేషం. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గము ,ఇదివరకు నిర్వహించిన పాలకవర్గము, గ్రామ పెద్దలు ,పుర ప్రముఖులు, యువకులు, పిల్లలు అందరూ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## అక్షయపాత్ర కేంద్రీకృత వంటశాల ప్రారంభం

**ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు,మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రారంభించారు.**

**వరంగల్ సిటి డిసెంబర్22 ప్రభాతవార్త**



ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగస్వామి గా ఉన్న అక్షయపాత్ర ఫౌండేషన్. వరంగల్ లోని కేంద్రీకృత వంటశాల లో ఆధునిక పరికరాలు, కిచెన్ వాక్ త్రూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి పాల్గొని నూతన వంటశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో దాదాపు ఒక వెయ్యి నుండి ఐదు వేల మంది పిల్లలకు ఆహారం అందించే విధంగా ఆధునాతన వంటశాలను ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా వరంగల్ జిల్లా లోని 367 ప్రభుత్వ పాఠశాల లు, 550అంగన్ వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్నారు. పిల్లల ఆరోగ్య, విద్యా, సమగ్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా పోషకాహారాన్ని అందించడంలో అక్షయ పాత్ర పని చేయడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి లక్షలాది మంది పిల్లలకు మధ్యాహ్న భోజన అందిస్తూ తన కంటూ గొప్ప గుర్తింపు పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అక్షయపాత్ర ఫౌండేషన్ ట్రస్టీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీమాన్ సత్య గౌరీ చంద్ర దాస ప్రభుజీ, హెచ్ డిబి, టివిఎస్ హెడ్ అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రయ్యపల్లె గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**గీసుకొండ ప్రభాతవార్త.**

గీసుకొండ మండలంలోని చంద్రయ్యపల్లె గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ "ఉగ్గే మోనిక, ఉప సర్పంచ్ కుప్పాల శీను", వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడిన నాయకులు గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైదంశెట్టి సాంబయ్య, గ్రేయిన్ మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్, ఉగ్గే రవీందర్, మాజీ ఉప సర్పంచ్ వేణు, యాదండ్ల ఐలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారం రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనెల మల్లేష్, ఒదేల్, బండి, రవి, పోశయ్య, రాకేష్, సందీప్, శివ, సూరయ్య, ఎల్లయ్య, ప్రవీణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేడు "మీ డబ్బు.. మీ హక్కు" ప్రత్యేక శిబిరం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన " మీ డబ్బు.. మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ఈనెల 23(మంగళవారం)న జనగామ కలెక్టరేట్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ శిబిరం



ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయన్నారు.శిబిరంలో ఆస్తులు క్లెయిమ్‌ల విధానంపై మార్గ నిర్దేశం చేస్తారన్నారు.బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రఘునాథపల్లిలో కొలువుదీరిన కొత్తసర్పంచ్‌లు..

**- ప్రమాణ స్వీకారంతో గ్రామపాలనకు నాంది**

**- కొత్తపాలకులపై ప్రజల కోటి ఆశలు**

*రఘునాథపల్లి, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు సోమవారం అధికారికంగా కొలువుదీరి ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను చేపట్టారు. రఘునాథపల్లి మండలంలోని 36గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులతో ఆయా గ్రామాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్‌లు బాధ్యత



స్వీకరణతో గ్రామాల్లో అభివృద్ధిపై ఆశలు చిగురించాయి. ఈ సందర్భంగా మండలగూడెం సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదల, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో కోతులు, వీధి కుక్కల బెడద వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## ఎస్‌పీఆర్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

*జనగామ టౌన్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో మ్యాథమెటిక్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ఎగ్జిబిట్స్‌ను పాఠశాల కరస్పాండెంట్ కీర్తి వీరేందర్, ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు గణితానికి సంబంధించిన పాటలు, నృత్యాలు, క్విజ్ పోటీలు తదితర కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. అనంతరం కరస్పాండెంట్ కీర్తి వీరేందర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో లెక్కల ప్రాముఖ్యత, గణిత అధ్యయనం వల్ల పిల్లల్లో లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు ఎలా అభివృద్ధి చెందుతాయో వివరించారు. గణితం పిల్లల సమగ్రాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు.




## నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పలువురు కొత్తసర్పంచ్‌లు

*బచ్చన్నపేట, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

పాలనలో ప్రత్యేకతను చాటేందుకు ఇరువురు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. మండలంలోని



పడమటికేశ్వపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ గ్రామపంచాయతీ ప్రతీ కుటుంబానికి ప్రమాద బీమా కల్పించేందుకు సొంత డబ్బులను వెచ్చించారు. అలాగే మండలంలోని కొన్నె గ్రామసర్పంచ్ కొడూరు స్వర్ణలత నెలకు కేవలం ఒక రూపాయి మాత్రమే గౌరవ వేతనం తీసుకుని మిగతా మొత్తాన్ని గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని ప్రమాణ స్వీకారం అనంతరం హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు తాను నాయకునిగా కాకుండా సేవకునిగా పని చేస్తానని అన్నారు. వివిఎస్ఆర్ నగర్ సర్పంచ్ గోడుగు రేణుక మాట్లాడుతూ ఈ ఆదర్శ గ్రామం ఇప్పటికే అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకు పోతోందని, అన్నివర్గాల ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు

## కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు..

*బచ్చన్నపేట, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేట మండలంలో సోమవారం 26గ్రామ పంచాయతీలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నుంచి గెలుపొందిన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. 26గ్రామపంచాయతీల వారిగా పడమటి కేశవపూర్ -ఎర్రోళ్ల విజయ, లింగంపల్లి - మద్దికుంట రాధ, కొడవటూరు - నీలకవిత, కొన్నె - కొడూరు స్వర్ణలత, సాల్వాపూర్ - మిద్దెల శ్రీధర్ గౌడ్, వివిఎస్ ఆర్ నగర్ - గొడుగు రేణుక, దబ్బకుంటపల్లి - కొంతం చంద్రకళ, గంగాపూర్ - జిల్లెల బాస్కర్‌రెడ్డి, మన్‌సాన్ పల్లి - గీస సందీప్, ఆలీంపూర్ - పాకల నాగలక్ష్మీ, బోనకల్లూరు - చిక్కుడు కల్పన, నారాయణపురం - పరిదే స్వప్న, గోపాల్‌నగర్ - పెరబోయిన కాళ్యణి, ఇటికాలపల్లి - జెరిపోతుల రాజు, కట్కూర్ - బల్ల రవీంద్రనాథ్, కేసిరెడ్డిపల్లి - అరె రవిందర్, బండనాగారం - ఇజ్జగిరి రాములు, బసిరెడ్డిపల్లి - నల్ల సిద్దినర్సమ్మ, బచ్చన్నపేట - అల్వాల నర్సింగరావు, నక్కవనిగూడెం - పోతుల వెంకటేష్, పోచన్నపేట - ఫిరోజ్, రామచంద్రపురం - బోండుగుల వినయ్, తమ్మడపల్లి - బేజాడి సిద్దులు, చిన్నరామన్‌చర్ల - ఎండి.అజాం, నాగిరెడ్డిపల్లి - బంగారు రవిందర్, లక్ష్మాపూర్ - నూకల కల్పన లు నూతన సర్పంచ్‌లుగా ప్రమాణస్వీకారం చేశారు.






## నూతన సర్పంచ్‌ల బాధ్యతా ప్రమాణ స్వీకారం

*తరిగొప్పుల, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలంలోని గ్రామపంచాయతీలకు కొత్త పాలకవర్గాలు సోమవారం కొలువుదిరాయి. నూతన సర్పంచ్‌లుగా తరిగొప్పుల - అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, బొత్తల పర్రె - భూక్య రవి, అంకుశాపూర్ - బైకని రమ బాలరాజ్, జాలుబాయ్ తండా - సభావత్ అల్వాతి, సోలిపురం



- దండెం శ్రీను, పోతారం - సుంకు అంజయ్య, అబ్దుల్ నాగారం - కావటి సుధాకర్, నర్సాపూర్ - కొండ్ర తార, వాచ్యతండా - గుగులోత్ లలిత, మరియాపురం - ఎరువ సుజాత, మాన్సింగ్‌తండా - కత్తుల కొమురయ్య, కొత్తతండా - భూక్య సమ్మయ్య, బొంతగట్టు నాగారం - కుర్రె మల్లయ్య, అక్కరాజుపల్లి - మంచినీళ్ల రాజు, భోజ్యతండా - లావుడ్య సుగుణ ఆయా గ్రామ వార్డ్ మెంబర్లను పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టడానికి ప్రమాణ స్వీకారం చేయించారు. తరిగొప్పుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి హాజరై నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొలువు దీరిన నూతన పాలక వర్గం గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వంలో సిసి రోడ్లు, పెన్షన్,ఇండ్లు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ అందేవిధంగా పాలన సాగించాలని, అందుకు గాను జిల్లా భాధ్యులుగా మేము కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం..

*తరిగొప్పుల, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

గణితం అంటే భయాన్ని వదిలి పెట్టాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక పీఎంఎస్ఆర్ఐ జడ్పీహెచ్ఎస్ తరిగొప్పుల పాఠశాలలో జరిగిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల గణిత ప్రతిభ పాఠావాలను పరీక్షించి మాట్లాడారు. గణితంను నిజ జీవిత సంఘటనలతో కలిపి నేర్చుకోవాలన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరివేద మధుసూదన్‌రెడ్డి, గాదె జోసెఫ్ బేబీ, ఎండి.యూసుఫ్ పాషా, పాలేపు విజయ, ఆవుల అమర్నాథ్, గూడ నాగరాణి, దొంతుల శ్రీనివాస్, తేజావత్ శ్రీనివాస్, పద్మ, అనిత, సుమలత, యెల నరేందర్, బాబు, సురేందర్ పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# సర్పంచుల ప్రమాణ స్వీకారం పూర్తి

## గ్రామపంచాయతీలో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు

నల్లబెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులచే ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోమవారం జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం, పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల ఆదేశానుసారము ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచుల తో పాటు ఉపసర్పంచులు. వార్డు సభ్యులకు సైతం స్థానిక పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో నేటి నుండి సర్పంచుల



పరిపాలనా కాలం ఐదు సంవత్సరాలు కొనసాగనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన నాగేల్లి జ్యోతి ప్రకాష్ లను ప్రమాణ స్వీకారం అనంతరం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. స్థానిక నాయకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పలు గ్రామాల్లో సర్పంచుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పెద్ద పాల్గొని సన్మానించగా వీరి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మండలంలోని నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత చిన్న రఘునా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు. అనంతరం పలు గ్రామాలలోని సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై వారిని ఘనంగా సన్మానించారు. దీని వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార



మండలంలోని గ్రామ పంచాయితీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. సుమారు రెండు సంవత్సరాల పాటు పాలకవర్గాలు లేక గ్రామాలు స్పెషల్ అధికారుల ఆధీనంలో ఉండిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలో ఈనెల 17న ఎన్నికలు జరిగాయి. మొత్తం 30 గ్రాములకు గాను అమృతండా గ్రామపంచాయతీ





ఏకగ్రీవం కాగా 29 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించనుంది. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ నూతన సర్పంచ్ కంది శ్వేతతో పాటు ఇతర కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే అన్ని గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి కొలువు తీరారు. దీనికోసం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. దీంతో గ్రామాల్లో కోలాహలం నెలకొంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట స్వయం ప్రతిపత్తి గల కళాశాల లో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి లో భాగంగా గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొపెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జి. అనిల్ జూనియర్ లెక్చరర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఖానాపూర్, అతిథిగా హాజరుకాగా జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటామని అయన కడు పేదరికంలో పుట్టి ఉన్నత స్థానానికి చేరారని, భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఎటువంటి శిక్షణ లేకపోయినా, స్వయంకృషితో గణితంలో అసాధారణమైన ప్రతిభను కనబరిచారు. సంఖ్యా శాస్త్రం అనంత శ్రేణులు, ఫ్రాక్షన్స్ వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి అమోఘం. ఆయన సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సత్యానారాయణ. అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కె.సత్యనారాయణ, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ ఎస్ .కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్, డాక్టర్ ఎమ్.రాంబాబు, డా.రాజీరు, డా.బి.గాయత్రి, డా.డి.సంధ్య, ఎస్.రజిత, డా.పూర్ణచందర్, వీరన్న, గణేష్, పిడి రమేష్, మాధవి, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డా.పుల్లూరి

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్గా ఈనెల 20,21వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, వాకర్స్ ఇంటర్నేషనల్ లో బాధ్యుడిగా కొనసాగుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, క్యాబినెట్ సెక్రటరీగా, గృహమే ఎన్నో ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి యొక్క సేవలను గుర్తించి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.




## కరాటే పోటీల్లో మదర్స్ ల్యాండ్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మదర్స్ ల్యాండ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులను అభినందించారు. ఆదివారం హనుమకొండ లోని జకరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి జాతీయస్థాయి కరాటే పోటీల్లో పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు 4వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా నర్సంపేట మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే విద్యార్థి కె. శాన్విత్ రిషి, ఎస్ కె.అప్సాతవ్వకల్, ఎం. పల్లవి, పి. హర్షిత్ రావు, ఏ. కీర్తన టి. శివ సాయి 5. 9.12 సంవత్సరాల బాల బాలికల కటాస్ విభాగంలో అత్యంత ప్రతిభను కనపర్చి బంగారు పతకాలను సాధించగా సాధించగా డి. సాయి తేజ ఎం. వర్షిని పి. భవిష్య డి. చరణ్ ఈ. శ్రీనిధి వెండి పథకాలు సాధించగా మరియు ఏ. సింధు శ్రీ సి హెచ్. మణికంఠ జె. మణి చంద్ర కంస్య పథకాలు సాధించి విజేత గా నిలిచినారు. ఈ విద్యార్థిని విద్యార్థులను మదర్స్ ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్, ప్రిన్సిపల్ పి. నవిత మేడం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్ కి బెస్ట్ కోచింగ్ అవార్డు రావడం సంతోషకరమని మదర్స్ లాండ్ హై స్కూల్ చైర్మన్ అన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు ఆత్మస్థైర్యం కూడా అవసరమని అది కరాటే పోటీల ద్వారా సాధ్యమవుతుందని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. ఇటీవల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ కరాటే పోటీలు పాల్వంచలో నిర్వహించగా గీతాంజలి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు, సెల్ఫ్ డిఫెన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు కరాటే పోటీల యందు శిక్షణను ఇప్పిస్తున్న కోచ్ వెంకన్న సార్ ను, విద్యార్థులను గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమానికి గీతాంజలి డీజీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలలో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త




గణిత దినోత్సవ వేడుకలు చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుండే గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో 'అలుగు' జంతువు ప్రత్యక్షం

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రధాన రహదారి నగర పంచాయతీ సమీపంలో అలుగు అనే అరుదైన జంతువు సోమవారం తెల్లవారుజామున ప్రత్యక్షమైంది. ప్రధాన రహదారి పక్కన ఉన్న నాగమయ్య గుడి ముందు డివైడర్ను ఆనుకొని పారుకుంటూ పోతున్న ఈ వింత జంతువును పలువురు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జంతువును పట్టుకుందామనే ప్రయత్నం చేసే లోపే ఈ జంతువు పక్కనే ఉన్న ముళ్లపదల్లోకి వెళ్లిపోయింది. ఈ జంతువు పాములను తినే ముంగిస లాగా ఉందని ఉంటుందన్నారు. అలుగు అనే జంతువు చాలా ఖరీదైనదని, ఈ జంతువు దట్టమైన అడవుల్లో పెద్ద పెద్ద జూపార్కుల్లో ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ జంతువు విలువ రూపాయలు కోట్ల విలువ చేస్తుందనే వాదన కూడా ఉంది. ఈ అరుదైన జంతువు నర్సంపేటలో ప్రత్యక్షం అవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

# మండలంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

## క్లస్టర్ల వారిగా అధికారుల విభజన

**చిట్యాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన తేదీల ప్రకారం మండలంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మండలంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. క్లస్టర్ల వారిగా గ్రామపంచాయతీలకు అధికారులు వెళ్లి ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ సర్పంచ్ నైనా తౌటం లక్ష్మి నైన నేను శాసనము ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం మరియు విధేయత కలిగి ఉండి నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహించెదనని భగవంతుని పేరా నిత్య నిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను అని చిట్యాల గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా క్లస్టర్ల వారిగా అధికారులు వేరువేరుగా ప్రమాణ



స్వీకారోత్సవాలను నిర్వహించారు. అందుకు తండా, వెంచరామి గ్రామాలలో పంచాయితీ రాజ్ అరుణ, చల్లగరిగ, ముచ్చినిపర్తి, కైలాపూర్, చింతకుంట రామయ్య పల్లి గ్రామాలలో ఎంపీ ఓ రామకృష్ణ , ప్రమాణ స్వీకారోత్సవం చేయించగా, చల్లగారిగ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి జంపయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. చిట్యాల, జూకల్, చింతకుంట రామయ్య పల్లి గ్రామాలలో ఎంపీడీవో జయశ్రీ హాజరై ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. తిరుమలాపూర్, రామచంద్రాపూర్, గుంటూరు పల్లి గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ వెంకటేశ్వర్లు, నైన్ పాక, వరికోలుపల్లిలో వెటర్నరీ అధికారి అజయ్, జడల్ పేట, ముచ్చినిపర్తి, నవాబుపేట గ్రామాలలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, కొత్తపేట, ఒడి తల, దూత్‌పల్లి గ్రామాలలో పంచాయతీరాజ్ ఏఈ తిరుపతి, లక్ష్మీపురం తండా, పాసిగడ్డ తండా, గోపాలపురం గ్రామాలలో ఏడిఏ వెంకన్నలు ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. ఆయా గ్రామాలలో సర్పంచ్ లను స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు

## అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవాలు

**టేకుమట్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**



ఇటీవల నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికైన నూతన గ్రామ పంచాయతీ సర్పంచుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. నూతన సర్పంచులుగా ఎన్నికైన సర్పంచులను టేకుమట్ల మండల కేంద్రంలో సర్పంచ్ గా గెలుపొందిన మాట్ల శ్రీనివాసును గ్రామ ప్రత్యేక అధికారి వై విజయ్ కుమార్, గర్మిళ్లపల్లి గ్రామంలో నూతన సర్పంచిగా ఎన్నికైన పచ్చిక దిలీప్ రెడ్డి ని ప్రత్యేక అధికారి, స్థానిక తహసిల్దార్ కే విజయలక్ష్మి , రాఘవరెడ్డి పేటలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వంగ మమత ను గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో వనస అనిత, అంకుషాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కారుపాకల సునీత సాగర్ ను గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మండలంలోని సుబ్బక్క పల్లి లో బొడ్డు రాజేందర్, సోమనపల్లి లో రామ ఉమా దేవేందర్, అసిరెడ్డిపల్లి జక్కుల కుమారస్వామి, పంగిడిపల్లి గంధం సారయ్య, పెద్దంపల్లి వ్యాసన వేణి శ్రీలేఖ, వెలిశాల బొడ్డు తిరుపతి, రాఘవాపూర్ అంబాల కిరణ్, వెంకట్రావుపల్లి( బి ) పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, బోర్నపల్లి నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ద్వారక పేట చలికాని కళ, రామకృష్ణాపూర్ వి నాంపల్లి వీరేశం, రాఘవపూర్ అంబాల కిరణ్, ఆరేపల్లి కు ర మల్లయ్య, మందలూరిపల్లి మారం రచన, వెల్లంపల్లి కూర వెంకటరాజి రెడ్డి, బండపల్లి మేకల శ్రీలత, గుమ్మడవెల్లి నల్ల వెంకట రమణారెడ్డి, కుందనపల్లి పొన్నం సాంబయ్య, ఏం పేడు ఈసంపల్లి హారిక లచే ఆయా గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు ఉప సర్పంచులు ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచ్‌లు

**భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామ పంచాయతి కార్యాలయాల్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులు ఎన్నికైన వారితో ప్రమాణ స్వీకారం నిర్వహించిన అనంతరం పదవి బాధ్యతలను స్వీకరించటం జరిగింది. భూపాలపల్లి మండలంలో 26 మంది సర్పంచ్‌లుండగా అందులో ఒకరు మాత్రమే ఏకగ్రీవం కాగా మిగిలిన 25 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. సోమవారం ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు అట్టహాసంగా పదవి స్వీకారం చేపట్టారు. మండలంలోని గొర్లవీడు గ్రామంలో మాజీ ఎంపిపి మండల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, గొల్లబుద్దారం గ్రామంలో మాజీ ఎంపిపి సుంకరి కిరణ్ సర్పంచ్‌గా గెలుపొందగా పదవి బాధ్యతలు చేపట్టారు.

# సంజీవరావు సేవలు మరువలేనివి

**భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**

భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌లో సీనియర్ లీడర్‌గా, పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఆఫీస్ సూపరెండెంట్‌గా దాసారపు సంజీవరావు సేవలు మరువలేనివని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సంజీవరావు అకాల మరణం పట్ల భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో సోమవారం సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. 20 ఏళ్లుగా స్కౌట్‌లో పర్సనల్ విభాగంలో మంచి పేరు సంపాదించి, తనకంటూ సంజీవరావు విశిష్ట సేవలను అందించారని అన్నారు. 2007లో సింగరేణిలో జరిగిన ఇంటర్నల్ క్లరికల్ పరీక్షలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై పలు విభాగాల్లో పనిచేయటం జరిగిందన్నారు. సంజీవరావు మృతి సింగరేణి సంస్థకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఏజీఎం సివిల్ రవికుమార్, డిజిఎం రాజేశ్వర్, ఏరియా పర్సనల్ ఆఫీసర్ శ్యాంసుందర్, పర్చేస్ ఆఫీసర్ ప్రదీప్, డివైపీఎం క్రాంతికుమార్, శ్రవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీ సంఘం అధ్యక్షులుగా చంద్రబోస్

**మొగుళ్లపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షులుగా వెల్దండి చంద్రబోస్‌ను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన చంద్రబోస్ కొంత కాలంగా పద్మశాలీ కులస్థుల ఐక్యత కోసం విశేషంగా కృషి చేస్తున్నందున మండల అధ్యక్షులుగా నియమించినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా నియమించుటకు సహకరించిన పద్మశాలీ కులస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# గౌడ కులస్తులను ఏకం చేయటమే లక్ష్యం

## జిల్లా కేంద్రంలో గోపా భవనం ఏర్పాటుకు కృషి

**భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**



గౌడ కులస్తులను ఏకం చేయడమే తన కర్తవ్యంగా పనిచేస్తామని గౌడ ఆఫీషియల్ అండ్ ప్రోఫేషనల్ (గోపా) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బుర్ర సునిత రమేష్ వెల్లడించారు. సోమవారం బుర్ర సునిత రమేష్ దంపతులను హన్మకొండలోని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలసారు. ఈ సందర్భంగా వారినితో పాటు బాలగోని రమేష్‌గౌడ్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గోపా సభ్యత్వంను పెంచటంతో పాటు గోపా భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడించారు. నిరుపేద గౌడ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించటం కోసం, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వారిని ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మహేందర్‌గౌడ్, బొమ్మ సంపత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ వేడుకల నిధుల్లో కోత విధించరాదు

**భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**

సింగరేణి ఆవిర్భావ వేడుకలకు నిధుల కోత విధించటం సరికాదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య అన్నారు. పట్టణంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మిక కుటుంబాలతో గత కొన్నేళ్ల నుండి ఆవిర్భావ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించటం జరిగిందని, ఈ సారి వేడుకల నిర్వహణ సాదాసీదాగా నిర్వహించటం కోసం కేవలం సింగరేణి సంస్థ 60 వేల నిధులను విడుదల చేయటం ఎంత వరకు సమంజసమని అన్నారు. సింగరేణి సంస్థకు సంబందించిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దుబారా చేయటం జరిగిందని, సింగరేణి నిధులతో సీఎం ఫుట్‌బాల్ ఆట కోసం ఖర్చు చేయటం జరిగిందన్నారు. సింగరేణి సొమ్మును దుబారా చేస్తున్న అధికారులు ఆవిర్భావ వేడుకలను మాత్రం తూతూ మంత్రంగా నిర్వహించటం సరికాదన్నారు. వేడుకలకు నిధులను కేటాయించని పక్షంలో బహిష్కరించటం జరుగుతుందని బడితెల సమ్మయ్య ప్రకటించారు.

# ఉపసర్పంచ్‌ను సన్మానించిన కేవైసీఎస్

**మొగుళ్లపల్లి,డిసెంబర్22, ప్రభాతవార్త**



మొగుళ్లపల్లి మండలం ములకలపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన నీలరాజు కురుమను కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అమృత అశోక్ కురుమ సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఉప సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కడారి నవీన్ కురుమ, మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు శీల రాజ్‌కుమార్ కురుమ, గ్రామ శాఖ అధ్యక్షులు కోరే సంపత్ కురుమ, కోరే కుమార్ కురుమ, అన్నం సదయ్య, శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలసిన ఐబి ఈఈ

**భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త**




భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఈఈ బసవప్రసాద్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా పౌరసంబదాల అధికారి శ్రీనివాస్, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి చిర్ర రఘుగౌడ్ పాల్గొన్నారు.

# ఎం.పి బలరాంనాయక్‌ను కలసిన అఖిలపక్ష నేతలు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్22,ప్రభాతవార్త: మహబూబాబాద్‌కు కేటాయించబడిన రైల్వే మెగా మెయింటనెన్స్ డిపోను ఎక్కడికి తరలిపోకుండా మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేసేలా చూడాలని మహబూబాబాద్ అఖిలపక్ష నేతలు సోమవారం ఎం.పి బలరాంనాయక్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ, హైద్రాబాద్ పెద్దలతో సంప్రదింపులు జరిపి ఏ పరిశ్రమ లేని మహబూబాబాద్‌లో రైల్వే పరిశ్రమ ఏర్పాటు



చేయాలన్నారు. ఈ మేరకు ఎం.పి మాట్లాడుతూ రైల్వేశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మానుకోటలోనే రైల్వే డిపో ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. ఎం.పిని కలసిన వారిలో బి.విజయసారథి, సాదుల శ్రీనివాస్,మండల వెంకన్న, కొండపల్లి రాంచందర్‌రావు, దార్ల శివరాజ్, పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పీరయ్య, అజయ్‌సారథి, రాజన్న, రాజు, కుమార్, నవీన్, వెంకన్న, ఇక్బాల్, భీమా, ఫరీద్, హరినాయక్, గోపాల్, ప్రేమ్‌చంద్‌వ్యాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## జగ్గుతండా సర్పంచ్‌గా జయంతివెంకటకృష్ణ ప్రమాణస్వీకారం

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ సర్పంచ్‌గా బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉపసర్పంచ్‌గా గుంజ వీరస్వామి, వార్డు సభ్యుల చేత పంచాయతీ ప్రత్యేకఅధికారి లక్ష్మణరావు సోమవారం జగ్గుతండా పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక పద్దతిలో జగ్గుతండా అభివృద్దికి నిరంతరం శ్రమిస్తానని, గ్రామ పంచాయతీలో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వసతులకు శాశ్వత పరిష్కారం కోసం చిత్తశుద్దితో పనిచేస్తామన్నారు. సెక్రటరీ ఉష, కొండపల్లి లక్ష్మి, లలిత, పావని, యాకేష్, స్వాతి, దుర్గారావు, సావిత్రి, రూపేస్, కవిత, రాఘవేంద్ర, నాగేశ్వరావు, సుధాకర్‌రెడ్డి, నాగేందర్, మల్లయ్య, చంద్రయ్య, మౌలానా, పూర్ణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త: బయ్యారం మండలంలో అత్యధిక ఓటర్లు కలిగిన బయ్యారం మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా గుగులోతు శాంతి, ఉపసర్పంచ్‌గా ఏనుగుల ఉమను సోమవారం పంచాయతీ కార్యాలయంలో బయ్యారం గ్రామ ప్రత్యేక అధికారి తహశీల్దారు నాగరాజు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి మాట్లాడుతూ ప్రణాళిక పద్దతిలో బయ్యారం అభివృద్దికి నిరంతరం శ్రమిస్తానని, గ్రామాభివృద్ది కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. గ్రామాభివృద్దికి అధికారులు, ప్రతిపక్ష నాయకులు సహకరించాలని కోరారు. సమస్య ఏదైనా ఉంటే తమను నేరుగా ఎప్పుడైనా కలువవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, వీరారెడ్డి, లక్ష్మి, ఆగిరెడ్డి, కిషన్‌నాయక్, రామచంద్రయ్య, బాబురావు, ఇంద్రారెడ్డి, భద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, సోమిరెడ్డి, మల్లయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో రెండవ మేజర్ గ్రామపంచాయతీ కొత్తపేట సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్, ఉపసర్పంచ్‌గా రావి వీరభద్రరావు లను సోమవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపిడివో దీపిక ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారంలో సినీ కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా 14మంది వార్డు సభ్యులతో విడివిడిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తపేట పంచాయతీని అగ్రగామిగా నిలిపేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో అభివృద్దిలో ముందుకు తీసుకెళ్తానన్నారు. తనపై విశ్వాసం ఉంచిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు గ్రామ అభివృద్దికి సమయం కేటాయించి అభివృద్దికి పాటుపడాలని కోరారు. ఎన్నికల్లో గెలుపుఓటములు సహజం అని ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్దికి ప్రభుత్వం తరుపున నా సహకారం అందిస్తానని తెలిపారు. మాజీ సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, పెండ్యాల శివయ్య, సురేష్, కోటేశ్వరరావు, వెంకటయ్య, సురేష్, శ్రీహరి, శ్రీనివాస్‌రావు, శ్రీను, ఇస్మాయిల్, అన్నపూర్ణ, రాంబాబు, పుల్లూరి బలరాజు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గార్లలో కొలువుదీరిన నూతన సర్పంచ్‌లు

గార్ల,డిసెంబర్22,ప్రభాతవార్త: ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామాల పంచాయతీ



కార్యాలయాల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. దీంతో గ్రామాల్లో పండుగవాతావరణం నెలకొంది. అనంతరం జరిగిన సభలో నూతన సర్పంచ్‌లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ది కుంటుపడిందని, పాలకవర్గాలు, గ్రామస్తుల సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తామన్నారు. గార్ల సర్పంచ్‌గా బానోత్ పార్వతిహతిరాంనాయక్, గోపాలపురం సర్పంచ్‌గా భూక్య భారతి, చిన్నబంజర సర్పంచ్‌గా బానోత్ మోతిలాల్, రాంపురం సర్పంచ్‌గా సరోజ, బాలాజీతండా సర్పంచ్‌గా బట్టు అనిత, బుద్దారం సర్పంచ్‌గా బానోత్ రమేష్, పోచారం సర్పంచ్‌గా రమ్యానాగార్జున, కోట్యానాయక్‌తండా సర్పంచ్‌గా ఉమాదేవి, పుల్లూరు సర్పంచ్‌గా భూక్య బాబురావు, చిన్నకిష్టాపురం సర్పంచ్‌గా గుగులోతు భద్రు, బికెఎన్‌తండా సర్పంచ్‌గా భూక్య దేవి, మద్దివంచ సర్పంచ్‌గా ప్రమీల, ముర్రిగూడెం సర్పంచ్‌గా రామ్‌సింగ్, రాజుతండా సర్పంచ్‌గా సుశీల, సీతంపేట సర్పంచ్‌గా వీర్యానాయక్, శేరిపురం సర్పంచ్‌గా భారతి, ముల్కనూరులో వెంకట్రావు, పినిరెడ్డిగూడెంలో వీరన్న ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శారద, ఎంపిడివో మంగమ్మ, సంజీవ్, రామారావు, శ్రీలక్ష్మి, వంశీకృష్ణ, వసుంధర, శ్రీనివాస్, అనిల్‌కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సారి ఉపసర్పంచ్‌గా వీరస్వామి ప్రమాణస్వీకారం

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బయ్యారం మండలం జగ్గుతండా గ్రామ పంచాయతీలో 6వ వార్డు సభ్యునిగా పోటీ చేసిన గుంజ వీరస్వామి ఘన విజయం సాదించారు. ఈ మేరకు వరుసగా రెండవసారి ఉపసర్పంచ్‌గా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ జగ్గుతండా గ్రామపంచాయతీని సర్పంచ్ జయంతివెంకటకృష్ణ సహకారంతో మరింత అభివృద్ది చేస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ది, సంక్షేమ పథకాల అమలు కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు. వీరస్వామి ప్రమాణ స్వీకారంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్స వాలు వెల్లివిరిశాయి.

## పెద్దినేని దంపతులకు ఘన సన్మానం

బయ్యారం,డిసెంబర్22,ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన ఎన్నికల్లో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో 14వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి 194ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు వార్డు సభ్యులు పెద్దినేని శాంత(బేబి)-వెంకటేశ్వరరావులను బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, ఇతర వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మి, భవాని, రేణుక, ఉమ, సరోజన, సరిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

### -చిన్నగూడూరు సర్పంచ్‌గా బత్తం రమేష్ ప్రమాణస్వీకారం

చిన్నగూడూరు,జనవరి22,ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. నూతన పాలకవర్గంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఆహ్లాదకర వాతావరణంలో కనిపించాయి. చిన్నగూడూరు మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బత్తెం రమేష్‌తో ఎంపిడివో రజిని ప్రమాణస్వీకారం చేయించారు. ఉప సర్పంచ్‌గా గాడిపల్లి జీవన్ ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, గ్రామంలోని సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రావుల రంగారెడ్డి, సుదగాని నగేష్, శ్రీను, ఆదామ్, శేఖర్, ఉపేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

<u>నెల్లికుదురు, డిసెంబర్ 22, ప్రభాతవార్త</u>

మండలంలోని 31 గ్రామపంచాయతీలకు గాను ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు(గ్రామపంచాయతీ పాలకవర్గం) సోమవారం అయా గ్రామ పంచాయతీల్లో,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు.కాగ మండల కేంద్రం (1) నెల్లికుదురు సర్పంచ్‌గా పులి వెంకన్న (2)వావిలాల సర్పంచ్‌గా గోగుల మమత (3) బంజర సర్పంచ్‌గా మాలోతు బాలక్రిష్ణ (4)నల్లగుట్టతండ సర్పంచ్‌గా గుగులోతు హేమలత (5) హనుమాన్‌నగర్‌తండ సర్పంచ్‌గా గుగులోతు అశోక్ (6) జామ్లతండ సర్పంచ్‌గా గుగులోతు సోమన్న (7) దుర్గాభవాణితండ సర్పంచ్‌గా భూక్యా వీరన్న (8) హేమ్లాతండ సర్పంచ్‌గా గుగులోతు అరుణ (9)బడితండ సర్పంచ్‌గా భిలావత్ ధనమ్మ (10) సొళ్ళతండ సర్పంచ్‌గా గుగులోతు సుజాత (11) పార్వతమ్మగూడెం సర్పంచ్‌గా ఎదెళ్ళ పూలమ్మ (12) సీతరాంపురం సర్పంచ్‌గా ధరావత్ బాస్కర్ (13) వస్త్రాంతండ సర్పంచ్‌గా గుగులోతు కరుణ (14) రాజ్యతండ సర్పంచ్‌గా ధరావత్ విజయ (15) బోటిమీదితండ సర్పంచ్‌గా జాటోతు రాంసింగ్ (16) రాజులకొత్తపల్లి సర్పంచ్‌గా కొండ జనార్ధన్‌రెడ్డి (17) బ్రాహ్మణకొత్తపల్లి సర్పంచ్‌గా చిర్ర యాకాంతం గౌడ్ (18) నర్సింహులగూడెం సర్పంచ్‌గా గొడుగు జ్యోతి (19) రామన్నగూడెం సర్పంచ్‌గా బండి శ్రీను (20) రత్తిరాంతండ సర్పంచ్‌గా గుగులోతు సుజాత (21) మేచరాజుపల్లి పెద్దతండ సర్పంచ్‌గా బానోతు సుధారాణి (22) నైనాల సర్పంచ్‌గా యాసం సంధ్య (23)కాశ్యతండ సర్పంచ్‌గా బోడ నర్సింహానాయక్ (24) ఎర్రబెల్లిగూడెం సర్పంచ్‌గా గుండెబోయిన ఉషారాణి (25) శ్రీరామగిరి సర్పంచ్‌గా మాదిరి ప్రశాంత్ (26) ఆలేరు సర్పంచ్‌గా నాయిని పద్మ (27) మేచరాజుపల్లి సర్పంచ్‌గా తూర్పాటి శంకర్ (28) రావిరాల సర్పంచ్‌గా కత్తుల కళ్యాణి (29) మదనతూర్తి సర్పంచ్‌గా వడ్లకొండ రాధ (30) కాచికల్ సర్పంచ్‌గా ఇట్టె లీల (31) మునిగలవీడు సర్పంచ్‌గా బొల్లికొండ చైతన్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామపంచాయతీల కార్యదర్శులు,అయా గ్రామాల వివిధ పార్టీల నాయకులు,గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## పాలకవర్గం అధికారులు ప్రజల సూచనల మేరకు గ్రామాన్ని అభివృద్ధిలో తీసుకువెళ్తాం

<u>నరసింహుల పేట డిసెంబర్ 22</u>

గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికై ప్రమాణ



స్వీకారం చేసిన సర్పంచులు అన్నారు సోమవారం మండలంలోని స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు ఉప సర్పంచ్లకు వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం ప్రతిజ్ఞ చేయించి చేశారు వివిధ గ్రామాల్లోని నూతన ప్రజా ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో రాధిక రామ్మోహన్రావు వెటర్నరీ డాక్టర్ సౌమ్య పంచాయతి కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

<u>దుగ్గొండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త</u>

బికాజిపల్లి గ్రామ నూతన సర్పంచ్ బండారి రమేష్ సోమవారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని ఎనవాడకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని చేసిన వాగ్దానం మేరకు



సోమవారం బిక్కజీపల్లి సర్పంచ్ గా భాద్యతలు స్వీకరించిన అనంతరం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, ఉప సర్పంచ్ రమాదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి దిశ నిర్దేశనం చేసేది విశ్వవిద్యాలయాలే

### - రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలక్రిష్ణా రెడ్డి

<u>ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :</u>

దేశంలో, ప్రపంచంలో వస్తున్న అనేక సామాజిక, సాంకేతిక మార్పులను అందిపుచ్చుకుని ప్రపంచానికి దిశ నిర్దేశనం చేసే వేదికలు విశ్వ విద్యాలయాలే అని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలక్రిష్ణ రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ వేదికగా (ఎబివిపి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం మొదటి రోజు సోమవారం ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత దేశం ప్రత్యేకమైన దేశమని, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశం అని పేర్కొన్నారు.ప్రపంచ అవసరాల దృష్ట్యా మన విద్యా వ్యవస్థ ఉండాలని, ప్రస్తుతం 80లక్షల మంది విద్యార్థులు 1లక్ష మంది అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీల్లో రిక్రూట్మెంట్ లేదనే మాట వాస్తవం కానీ టెక్నాలజీ విషయంలో ప్రతీవిద్యార్థి ప్రతి సంస్థ నవీనకరణ చెందాలని తెలిపారు. విద్యారంగంపై ప్రధానంగా ఐదు అంశాలు ప్రభావం చూపుతున్నాయని, అవి గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్,డిజిటలైజేషన్, లాంటివని పేర్కొన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం అమలు కావడం వల్ల భారత్ ప్రపంచంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా 1004 శాటిలైట్లు ప్రయోగించిన దేశం భారత్ అని గుర్తు చేశారు.రాబోయే కాలంలో ప్రైవేటు, ప్రభుత్వ, పబ్లిక్ రంగాల్లో మూడులక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని దాని ద్వారా సుమారు 20లక్షల కోట్ల ఉపాధి అవకాశాలు భారత దేశంలో ఏర్పడనున్నాయని తెలిపారు. యువత నిరుత్సాహానికి లోనుకాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇండియా ఇస్ ఎ సావరిన్ కంట్రీ అని పేర్కొంటూ భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అనంతరం గౌరవ అతిథి కేయూ వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశంలోని విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను గమనిస్తూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. యూనివర్సిటీలు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సంస్థలతో పాటు ఇండస్ట్రీయల్ కంపెనీలతో ఎంఓయూ ఒప్పందాలు కుదుర్చుకుని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక చైతన్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు.

**- జాతీయ విద్యావిధానం విద్యార్థులకు ఒక వరం..: చిరిగే శివకుమార్ (క్షేత్ర సంఘటన మంత్రి ఎబివిపి)**

మెకాలే మానస పుత్రులను తయారు చేస్తున్న విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలని ఎబివిపి ఆధ్వర్యంలో చేపట్టిన దీర్ఘకాలిక పోరాటాల ఫలితమే జాతీయ విద్యా విధానం అని, అది నేడు దేశంలోని విద్యార్థులకు వరమని తెలిపారు. ఏ దేశమైనా దీర్ఘకాలిక అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే, ఆ దేశ విద్యావ్యవస్థ బలంగా ఉండటం అత్యవసరం. జాతీయ విద్యావిధానం దేశాన్ని జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా మలిచే కీలక సాధనంగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు విద్యా వ్యవస్థలో వస్తున్న గుణాత్మక మార్పులను గమనిస్తూ విద్యావంతులుగా ఎదిగి దేశాభివృద్ధిలో బాగాస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డాక్టర్ మాసాడి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, స్టేట్ యూనివర్సిటీస్ హాస్టల్స్ కన్వీనర్ జీవన్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ నీతూ సింగ్, కేయూ ఎబివిపి ఇంచార్జ్ డాక్టర్ నిమ్మల రాజేష్, అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి జ్ఞానేశ్వర్‌లతో పాటు తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల నుండి దాదాపు వేయిమంది విద్యార్థులు, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆర్ట్స్‌కాలేజ్‌లో గణిత దినోత్సవం !

<u>ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :</u>

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో గణిత దినోత్సవాన్ని గణిత విభాగాధిపతి డాక్టర్ టి.నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ఆచార్యులు ప్రొఫెసర్ రాజ్ గోపాల్ రావు హాజరై మాట్లాడుతూ, గణితశాస్త్రం తార్కిక ఆలోచనను పెంపొందించే శక్తివంతమైన సాధనమని, ఆధునిక యుగంలో గణితానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గణిత విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం సాధిస్తే మంచి భవిష్యత్ అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రహమాన్, గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ అంజనరావు, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మంజుల, భాషా భారతి విభాగ అధ్యాపకులు డాక్టర్ ఫాతిమా, డాక్టర్ జ్యోష్ణా పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో ప్రమాణ స్వీకారాలు

## గూడూరులో భారీ ఏర్పాట్ల మధ్య జరిగిన తంతు

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలో సోమవారం నూతన పంచాయతి పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పండుగ వాతావరణం మధ్య జరుపుకున్నారు. గూడూరు మేజర్ పంచాయతిలో ఈ వేడుకను భారీ ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఇటీవల జరిగిన పంచాయతీ పోరులో విజేతలుగా నిలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఆ తర్వాత ఎన్నికైన ఉపసర్పంచ్‌లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు సోమవారం మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో ఈ ప్రక్రియ చేపట్టగా ఒక దామరవంచ గ్రామంలో తప్ప మిగిలిన అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా కొనసాగాయి. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం ఉదయం 10 గంటల నుండి ఆయా పాలకవర్గాల వెసులుబాటును బట్టి మధ్యాహ్నాం 3 గంటల వరకు కూడా ప్రమాణ స్వీకార వేడుకలను కొనసాగించారు. గూడూరులో సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలు ఆధ్వర్యంలో ఈ వేడుకకు భారీ ఏర్పాట్లు చేసారు. తొలుత అంగడి సెంటర్ నుండి గ్రామపంచాయతి వరకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జనం తరలిరాగా ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకాధికారిగా ఉన్న తహసిల్దార్ నాగభవాని సర్పంచ్ సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, 13 మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొని సర్పంచ్‌ను, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఇదిలా ఉండగా వెంగంపేట, సీతానాగారం, ఏపూరు, గుండెంగ, తీగలవేణి గ్రామాల్లో సర్పంచ్‌లు గుగులోతు జవహర్, భూక్య మంగీలాల్, వాంకుడోతు మౌనిక, బోడ రాజమ్మ, దారావత్ రాజు ప్రమాణస్వీకారం చేసారు.



# ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

తరగతి గదుల్లో విద్యార్థుల గుండెల్లో నిలిచిపోయే విధంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, అలాంటి వారికి ఎల్లవేళలా ప్రజల మన్ననలు ఉంటాయని గూడూరు ఎమ్మీఓ రవికుమార్ అన్నారు. మండలంలోని మచ్చర్ల ఉన్నత పాఠశాలలో ఎస్ఏగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు తిరునగరి రఘువీర్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఆ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రఘువీర్ దంపతులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ప్రశాంత్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

*దుగ్గొండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందున కామిశెట్టి ప్రశాంత్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సన్మానం చేశారు.



సోమవారం పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్న మొగిలి, నాయకులు తోట తోకల నరసింహారెడ్డి, రమేష్, యాదగిరి, సుధాకర్, గుండెకారి రంగారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండిలో సర్పంచ్ల పదవి ప్రమాణస్వీకారం

*దుగ్గొండి,డిసెంబర్ 22, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో సర్పంచ్ల పదవి ప్రమాణ స్వీకారం మండలంలోని 34 గ్రామపంచాయతీల్లో నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం సర్పంచ్ గా ఎంపికైన కామిశెట్టి ప్రశాంతతో పాటు పాలకవర్గం ప్రమాణ




స్వీకారం చేశారు. తిమ్మంపేట మొడెం శ్రీలత, నారాయణ తండా అజ్మీర్ నిర్మల, గిర్నిబావి పెండ్లి వెంకటేశ్వర్లు, మందపల్లి మారేడుగొండ శ్రీ మాలతి, నాచనపల్లి పెండ్యాల రాజు, చాపలబండ అల్లాటి ప్రభు, శివాజీ నగర్ సుకినే నాగరాజు, మల్లంపల్లి బూర రాధిక, గొల్లపల్లి కాటంకూరి కోమలతో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

# కెఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్లో గణిత దినోత్సవం

*నర్సంపేట, డిసెంబర్ 22,ప్రభాతవార్త*

జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని కేఎస్ఆర్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సారయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన రకరకాలైన గణిత నమూనాలను, రామానుజన్ ఆర్యభట్ట చాణుక్యుడు భాస్కరాచార్యుడు యొక్క వర్ణ చిత్రాలను చూసి ఆశ్చర్య చికితులయ్యారు.పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మేధావులను ఆదర్శంగా



తీసుకొని గణితంలో అద్భుతాలు సృష్టించాలని పిల్లలకు హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి,కరస్పాండెంట్ నరహరి స్వాతి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాకేష్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీలో కొలువ తీరిన నూతన పాలకవర్గం

*గంగారం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

గ్తంగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో సోమవారం అధికారులు ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారనికి సర్పంచ్ లు, గా గంగారంలో జజ్జరి రాము, కొడిశాల మిట్టలో బాచ్చల లక్ష



్మణరావు, మడగూడెం లో ఈసం సురేష్ తిరుమలగండి లో తాటి కృష్ణారావు బావురు గొండలో మూడీగా విరభద్ర కోమట్లగూడెంలో గుంట రామారావు చింతగూడెంలో ఇర్ప స్వరూప జంగాలపల్లిలో భానోత్ తార మర్రిగూడెంలో మేడ స్వరూప కామారంలో ఈక పార్వతమ్మ, ఫోనుగొండ్లలో ఈర్ప సుధాకర్ దుబ్బగూడంలో పూణెం సంధ్యారాణి లు సర్పంచులుగా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ పాలక వర్గానికి గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మండలాధికారులు సర్పంచ్లకు ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు, స్వీట్లు తినిపించి శాలువాల తో సన్మానించి పూలే బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో పలువురు రాజకీయ నాయకులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# గణిత దినోత్సవ సంబురాలు

*కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాత వా*

క్తేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్, రంగోలి, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేడుకలను పురస్కరించుకొని హెచ్‌ఎం బి రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణితం పైన ఆసక్తిని పెంపొందించుకోవాలని, వ్యక్తి యొక్క భవిష్యత్తు జీవితాన్ని నిర్ణయించేది గణితమే కాబట్టి విద్యార్థులు గణితంలో ఎక్కువ మార్కులు సంపాదించుకునేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఏ మధు రావుల యాదగిరి. బి మదన్మోహన్. సదయ్య. శ్రీనివాస్. కృష్ణవేణి. శ్రీనివాసులు. సురేష్, లక్షి ్మ కుమారి.శ్రీవిద్య సత్యనారాయణ జ్యోతి రాజేందర్. శ్రీనివాస్, నాగయ్య పాల్గొన్నారు.

# టీఎస్‌యుటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

*తరిగొప్పుల, డిసెంబరు 22 ప్రభాతవార్త :*

రాష్ట్రం లోని ఉపాధ్యాయులందరి సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేయడం అభినంద నీయమని మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి అన్నారు. ఈ నెల 28,29 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం, విద్యారంగం అభివృద్ధి,పాఠశాలల్లోని మౌళిక సదుపాయాల కోసం యుటిఎఫ్ ముందుంటుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం జనగామలో జరిగే




రాష్ట్ర సదస్సును ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి భానోత్ వసంత్‌నాయక్ కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, ఆవుల అమర్నాథ్, ప్రవీణ్ కుమార్, అనిత,అనిల్ కుమార్, శ్రీనివాస్, జోసప్ బేబీ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరంభ శూరత్వమేనా...?

**ప్రారంభించి నెలరోజులు కావోస్తున్న అందుబాటులోకి రాని సిటి స్కాన్ సేవలు**

**సిఎస్ఆర్ నిధుల కింద సిటి స్కాన్ మిషన్ వచ్చిన సేవలు అందించలేని స్థితిలో ప్రభుత్వం**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 22ః

జీజీహెచ్‌లో సిటి స్కాన్ మిషన్ అందుబాటులోకి వచ్చి దాదాపు నెల రోజులు కావోస్తున్న ఇప్పటివరకు సేవలు అందుబాటులోకి రాలేదు. జీజీహెచ్‌కు వచ్చే రోగులకు మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఈసీఐఎల్ సంస్థ సిఎస్ఆర్ నిధుల కింద రూ.3.40 కోట్లతో సిటిస్కాన్ మిషన్‌ను అందించింది. సిటి స్కాన్ మిషన్‌కు టి.హాబ్‌లో ప్రత్యేక గది కేటాయించారు. నవంబరు 25వతేది భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు సిటిస్కాన్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం మాత్రం జరిగింది కానీ ఇప్పటి వరకు సిటి స్కాన్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రాలేదు. సిటి స్కాన్‌ను ప్రారంభించి దాదాపు నెల రోజులు కావోస్తున్న ఇప్పటి వరకు సేవలు ప్రారంభం కాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. ఈసీఐఎల్ సంస్థ సిఎస్ఆర్ నిధుల కింద సిటి స్కాన్ మిషన్‌ను అందజేస్తే ఇప్పటి వరకు టెక్నిషియన్‌ను నియమించుకున్న పరిస్థితి లేదు. టెక్నిషియన్ నియామకంకు ఎన్నికల కోడ్ అడ్డంకిగా చెబుతున్న అధికారులు ప్రారంభోత్సవంకు ముందే ఎందుకు టెక్నిషియన్‌ను నియమించుకోలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సిటి స్కాన్ సేవల అందుబాటులోకి రాకపోవడంపై ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను వివరణకోరగా త్వరలోనే సిటి స్కాన్ టెక్నిషియన్‌ను నియమించి సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. మరి నూతన సంవత్సరంలోనైనా సిటి స్కాన్ సేవలు జీజీహచ్‌లో అందుబాటులోకి వస్తాయో లేదో చూడాలి.

# పల్లె ప్రగతే తమ లక్ష్యం

**-కాళేశ్వరం సర్పంచ్‌గా వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

**-ఉప సర్పంచ్‌గా చెమ్మాల సుధీర్ కుమార్ బాధ్యతల స్వీకరణ**

**-కాళేశ్వరంలో వెల్లివిరిసిన సంబరాలు..**

**-ఘనంగా కొలువుథీరిన కాళేశ్వరం నూతన పాలకవర్గం**

మహదేవపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు సోమవారం కొలువుధీరారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో కాళేశ్వరం సర్పంచ్‌గా వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా చెమ్మాల సుధీర్ కుమార్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**-సర్పంచ్ మోహన్ రెడ్డి విజయ ప్రస్థానం..**

ఇటీవల మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్ధతులో బరిలోకి దిగిన మోహన్ రెడ్డి తన ప్రత్యర్థిపై వేయ్యికి పైగా ఓట్ల భారీ మోజారిటీతో ఘన విజయం సాధించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. మోహన్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వార్డు సభ్యులు కూడా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఉప సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైనా యువ నాయకుడు చెమ్మాల సుధీర్ కుమార్ గ్రామంలో చేసిన సేవలకు గుర్తింపుగా తనను వార్డు సభ్యునిగా ప్రజలు పట్టం కట్టించారు. ఇదే స్ఫూర్తితో తాను కాళేశ్వరం గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్‌గా ఎన్నికవ్వడం విశేషం. ఈసందర్భంగా ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మాట్లాడుతూ..ప్రజలు ఆదరించి నాపై నమ్మకంతో ఇంతటి పదవిని కట్టబెట్టినందుకు ప్రజానీకానికి ఎళ్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిరంతరం పాటుపడుతూ ముందుకు సాగుతూ తన సేవలను, ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.





**-అంగరంగ వైభవంగా వేడుక..:**ప్రమా ణ స్వీకారోత్సవం సందర్భంగా కాళేశ్వరం గ్రామం అంతా పండుగను తలపించింది. బాణసంచా కాల్చుతూ, డప్పు చప్పుళ్లతో అభిమానులు, గ్రామస్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోహన్ రెడ్డి, సుధీర్ కుమార్‌లకు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. గ్రామ పంచాయతీ భవనాన్ని మామిడి తోరణాలు, పూలతో సుందరంగా అలంకరించారు.

**-సర్పంచ్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు..**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో భారీ మెజారిటీని అందించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, అధికారుల సహకారంతో కాళేశ్వరం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, మౌళిక వసతుల కల్పనే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా దివాస్ కార్యక్రమంలో దరఖాస్తులపై తక్షణ చర్యలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 10 దరఖాస్తులను ఎస్పీ శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,



వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష్యం ఉండకూడదని, ప్రతి దరఖాస్తుపై సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అలాగే ప్రజా దివాస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, ఫిర్యాదిదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# ఎరువుల బుకింగ్‌యాప్ ప్రతీరైతు వినియోగించాలి

**- రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రతీరైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. సోమవారం జనగామ పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా యాప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన అమ్మకాలను సంబంధిత రిజిస్టర్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ డీలర్ యూరియా అమ్మకాల రిజిస్టర్‌ని తప్పకుండ నిర్వహించాలని, అందులో ఈసారి కొత్తగా బుకింగ్ ఐడి అని ఒక కాలామ్‌ని పెట్టి దాని ద్వారా జరుగుతున్న అమ్మకాలకు సంబందించిన పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ యాప్ ద్వారా ఎరువులు సమయానికి, అవసరానికి తగ్గట్టుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని, అనవసరంగా దుకాణాల వద్ద గుమిగూడాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, ఒక రైతు ఒకే చోట లేదా పలు చోట్ల పునరావృతంగా యూరియా కొనుగోలు చేయకుండా నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు. జిల్లాలోని రైతులందరూ ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ అపర్ణ, టెక్నికల్ ఏఓ శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట లో ఆగని అక్రమ కట్టడాలు

**-కొత్త పాలకవర్గం కట్టడి చేసేనా..!**

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట శివారు జాతీయ రహదారిని అనుకొని ఉన్న రాజుపేట గ్రామంలో పదేళ్లుగా అక్రమ కట్టడాలు, అక్రమ వెంచర్ల దంద కొనసాగుతూనే ఉంది. పదేళ్ల నుంచి కొనసాగుతున్న ఈ దందాను పాలకవర్గం కానీ అధికారులు కానీ ఎవరు ఆపలేకపోయారు. రాజుపేట గ్రామం ఏజెన్సీ ఏరియా కిందికి రావడం వలన ఈ ఏరియాలో పిసా చట్టం అమల్లో ఉంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏజెన్సీ ఏరియాలో భూములను వారసత్వం కింద సాగు చేసుకుని జీవనం కొనసాగించాలే తప్ప క్రయవిక్రయాలు, నిర్మాణాలు జరపకూడదు. కానీ పాలకులు, అధికారులు ప్రభుత్వ చట్టాలకు తూట్లు పొడుస్తూ అక్రమ ఇండ్ల నిర్మాణదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరించడం వల్ల ఈ దందా కొనసాగుతూనే ఉంది. గతంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గం తో పాటు కార్యదర్శి ఇతర అధికారులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయకుండా అక్రమ సంపాదనే లక్ష్యంగా అనుమతులు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్నిసార్లు పత్రికల్లో ప్రచురితమైన ప్రజా సంఘాలు, సంస్థల ప్రతినిధులు అక్రమ కట్టడాలను ఆపాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. దీంతో నేటికీ అనుమతులు లేని కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్కో ఇంటి అనుమతికి రూపాయలు 50, 000 నుంచి లక్ష వరకు ముడుపులు ముడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వపరంగా గ్రామంలో అనుమతులు ఇవ్వాలన్నా కూడా గ్రామ కార్యదర్శి బాధ్యులుగా ఉండాల్సి ఉంటుంది. కానీ కార్యదర్శి ఆపై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పాలకులు, రాజకీయ నాయకుల అక్రమ దందా కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి గ్రామానికి కొత్త పాలకవర్గం రావడంతో కనీసం కొత్త పాలకవర్గం అయిన ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేస్తుందా అని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా కొత్త పాలకవర్గం ప్రభుత్వ చట్టాలను అమలుపరిచేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఏజెన్సీ గ్రామ భూములను రక్షించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# నిరూపయోగంగా ఉన్న ఆర్థిక ఆస్తుల క్లెయిమ్‌కు సువర్ణావకాశం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రేపటి నుండి 'మీ డబ్బు - మీ హక్కు' ప్రత్యేక శిబిరం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమమీ డబ్బు, మీ హక్కు2025 డిసెంబర్ 24న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి



కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని, 2025 డిసెంబర్ 24న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిబిరం జరుగుతుందని, క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ ద్వారా పొందొచ్చునని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎల్‌డిఎం తిరుపతిని ఆదేశించారు.

## పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబరులోపర్యాటక బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్‌లో సమర్పించాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు. 50, 30, 20 వేల రూపాయలు బహుమతి ఇస్తామన్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అంద చేస్తామని, సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో ఈ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వెంకట స్వామి వర్ధంతి వేడుకలు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రముఖ నాయకులు, సామాజిక సేవకులు వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని వెంకట స్వామి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..వెంకట స్వామి తమ జీవితాన్ని పూర్తిగా సమాజ సేవకు అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని అన్నారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో వెంకట స్వామి చూపిన దూరదృష్టి, అంకితభావం వల్ల అనేక మంది జీవితాల్లో వెలుగు నిండిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ఆయన వ్యక్తిత్వం ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని తెలిపారు. వెంకట స్వామి ఆశయాలు, విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఉద్యోగం రాలేదని వ్యక్తి ఆత్మహత్య

ఖానాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



బిటెక్ చదివినా కూడా సరైన ఉద్యోగం దొరకక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రేవా తండాలో సోమవారం చోటుచేసుకుంది.తెలిపిన వివరాల ప్రకారం బానోతు రాజేందర్(23) బిటెక్ పూర్తయి హైదరాబాదులో ప్రైవేట్ జాబులు చేసుకుంటూ మంచి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్న కూడా మంచి ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపానికి గురైన రాజేందర్ ఈనెల 6న హైదరాబాద్కు వెళుతున్నానని చెప్పి వెళ్ళాడు. కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఫోన్ కు సంప్రదించిన ఫోన్ కలిసేది కాదు అని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం చేను వద్ద వెళ్లి చూడగా బావిలో భానుతో రాజేందర్ శవమై కనిపించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన కొండపల్లి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్22,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ విలేఖరుల సమావేశంలో ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జల దోపిడి చేస్తున్నాడని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రాంతీయ విబేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు. సోమవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి పార్టీపై, చంద్రబాబుపై అసత్య ఆరోపణలు చేసి గద్దెనెక్కారని మరల అబద్ధపు ప్రచారాలతో రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తున్నారని కేసీఆర్ వ్యాఖ్యలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే విజన్ ఉన్న చంద్రబాబునాయుడిని విమర్శించే నైతికత కేసీఆర్‌కు లేదన్నారు. రాష్ట్రం విడిపోయి 12సంవత్సరాలు అవుతున్నా ఇంకా చంద్రబాబుని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సుతారపు వెంకటనారాయణ, బొమ్మ వెంకటేశ్వర్లు, పిట్టల రాము, టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, దొంతు నరేష్, ఎల్లయ్య, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకా వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్22,ప్రభాతవార్త:

మహబూబాబాద్‌జిల్లా పోలీస్ కార్యాలయంలో జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు వెంకటస్వామి జీవితం నిదర్శనం అన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి గంద్రాతి మోహన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నరేందర్, ఆర్.ఐలు సోములు, అనిల్, నాగేశ్వర్‌రావు, స్పెషల్‌పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## మాక్ డ్రిల్‌ను పరిశీలించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మొరంచపల్లి వాగులో వరదలపై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్‌భూపాలపల్లి జిల్లా పరిధిలోని మొరంచపల్లి వాగులో వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలపై ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్‌ను ఎస్‌డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని మాక్ డ్రిల్‌ను పరిశీలించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, రెస్క్యూ ఆపరేషన్లు, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, సమాచార వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..వర్షాకాలంలో వరదల ప్రమాదం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పని చేస్తే ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.



## ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటల సాగు లాభదాయకం

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**


మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్22,ప్రభాతవార్త:



ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటల సాగు లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల బృందంతో కలిసి మండలంలోని పలు గ్రామల్లో క్షేత్రసందర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడితో అధిక ఆదాయం పొందవచ్చని, పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు చేయాలన్నారు. మామిడి తోటలలో పూత దశలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ రూపొందించిన ఆర్కా మ్యాంగో స్పెషల్‌ను పిచికారి చేయడం ద్వారా పూత, కాతా బాగుంటుందని తెలిపారు. ఆధునిక పద్ధతుల ద్వారా మామిడి రైతాంగం అధిక దిగుబడులు పొందాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి ఆరోగ్యంగా ఉండడానికి పోషకాలు అందించే పండ్ల తోటలు జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో తదితర పంటలు సాగుచేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఉద్యాన అధికారులు శాంతి ప్రియదర్శిని, అద్నూరి ప్రశాంత్, రైతులు వెంకన్న, సుగుణమ్మ తదితదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకు పది వేల చొప్పున చేసూనత నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓట్ల జాబితాలో తప్పులను గుర్తించి ఫారం 8 ద్వారా నవీకరించాలని ఈ ప్రక్రియ జనవరి-2026లోగా పూర్తి చేయాలని తెఇలపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబందిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని, బిఎల్‌ఓల వారిగా సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఆర్డివో కృష్ణవేణి, పవన్‌కుమార్, అన్ని మండలాల తహశీల్దారు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

నల్లబెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త




ప్రఖ్యాత గణిత మేధావి ప్రపంచ గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన జయంతి వేడుకలను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సంబరాలు చేశారు. ముందుగా ఆ మహనుభావుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మహనుభావుడు జయంతి సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ పోటీల్లో నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ కు సంబంధించిన గణితశాస్త్రంలోని సూత్రాలను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో అన్నదాత మృతి

నల్లబెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పాముకాటుతో అన్నదాత మృతి చెందిన సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం. లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న కొమురయ్య (50) శుక్రవారం తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో మక్కజొన్న సాగు చేస్తున్న సందర్భంలో ఎడ్లకు మేతేస్తున్న క్రమంలో విష సర్పం చేతికి కాటు వేయడంతో లబోదిబోమంటూ పరుగులు తీశాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య అరుణ కుమారులు మునేందర్ రాజేందర్ ఉన్నారు. చిన్న కొమురయ్య మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు.

## పంచాయతీలో ముగిసిన ప్రత్యేక అధికారుల పాలన

**-గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌ల ప్రమాణం స్వీకారం**

ఖానాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



గత 17 నెలల క్రితం గత సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం పంచాయతీలపై ప్రత్యేక అధికారులను నియమించి పాలన కొనసాగించింది. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలో బిల్లులు సరిగ్గా రాక పాలన సరిగ్గా కొనసాగించక పంచాయతీల అభివృద్ధి కొంటుపడింది. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు సర్పంచ్లుగా విజయాలు సాధించి సోమవారం మండలంలో సర్పంచ్లు పాలకవర్గాలు ప్రత్యేక అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రం సర్పంచ్ గా దాసరి రమేష్, అశోక్ నగర్ సర్పంచ్గా జాడి అచ్యుతం, అయోధ్య నగర్ సర్పంచ్ గా కూసా విమల,చిలుకమ్మనగర్ సర్పంచ్గా నరేష్, కీరియాతండ సర్పంచ్ గా బోడ విజయ, చిలుకమ్మ తండ సర్పంచ్ గా ధారావత్ మంజుల, మనుబోతుల గడ్డ సర్పంచ్ గా ఆబోతు శ్రీలత, బోటు మీది తండా సర్పంచ్ గా బోడ రమేష్, రంగాపురం సర్పంచ్ గా పింగిలి అనూష, కొత్తూరు సర్పంచ్ గా వినోద్ కుమార్ ,రాగంపేట సర్పంచ్గా ఎలగందుల రాజు, బుధరావుపేట సర్పంచ్గా పెసరు రాణి, ధర్మ రావు పేట సర్పంచిగా మాడ్రోజ వెంకన్న, బాలు తండా సర్పంచిగా బానోతు సునీత,మంగళవారిపేట సర్పంచ్ గా గొంది సుజాత, బద్రుతండ సర్పంచ్ గా భానోత్ వీరన్న, బోటు మీది తండ సర్పంచ్ గా భూక్య భానుప్రసాద్, కొడ్మిమాట్ తండా సర్పంచ్ గా లకావత్ వసంత, నాజీ తండా సర్పంచ్గా బాధావత్ జ్యోతి, వేప చెట్టు తండా సర్పంచ్గా మూడు దేవేందర్, దబ్బీర్ పేట సర్పంచ్ గా ధనసరి సురేష ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని మాకు ఇంత బాధ్యత అప్పజెప్పిన గ్రామ ప్రజల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీల్లో కొలువుధీరిన నూతన పాలక వర్గాలు

కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలను పరిష్కరించుకుంటూ పంచాయతీలను అభివృద్ధి దిశగా పయనించేలా కృషి చేస్తామన్నారు. పాలకవర్గ సభ్యుల సమిష్టి నిర్ణయాలతో తీర్మాణాలు చేపట్టి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. గ్రామంలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తల దాడులు

చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం వేల అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బిఆర్ఎస్ కార్యకర్తల పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం నెలకొంది. ఎన్నికలు పూర్తికాగానే ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది ఇందులో భాగంగానే చెన్నారావుపేట గ్రామపంచాయతీ వద్ద అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు బిఆర్ఎస్ శ్రేణులు డిజె సౌండ్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాటలు వేయసాగారు. కాంగ్రెస్ కార్యకర్త వనపర్తి శోభన్ తో పాటు మరి కొంతమంది అభ్యంతరం చెప్పడంతో వారు పాటలు ఆపివేశారు ఇదే క్రమంలో టిఆర్ఎస్ కార్యకర్త వార్డు సభ్యుడు మూడు రమేష్ తో పాటు మరికొంతమంది శోభన్ తో వాగ్వివాదానికి దిగగా ఇరువురు ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలో శోభన్ కు బలమైన గాయాలు తగలగా రమేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి అప్పటికే విషయం తెలుసుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు అనంతరం నూతన ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు దీంతో ఎంపీడీవో సాయి శివానంద్ నూతన సర్పంచ్ కంది శ్వేత ఇతర వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు కాగా సాయంత్రం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ తో పాటు మిగతా వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు కాగా మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా ప్రమాణస్వీకారం వేల మండల కేంద్రంలో గొడవ జరగడంతో పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

## ఘనంగా తాడిచెర్ల పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**-సర్పంచ్‌గా బండి స్వామి, ఉప సర్పంచ్‌గా బొబ్బిలి రాజు గౌడ్**

మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచెర్ల మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోనే అత్యధిక మెజార్టీ సాధించిన బండి స్వామి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయగా బొబ్బిలి రాజు గౌడ్ ఉప సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర, ఇందారపు శ్యామల, ఇందారపు సారయ్య, తిర్రి అశోక్ గౌడ్, పర్వీన బేగం, కామ బాపు, కొత్తగోల్ల వనమ్మ, వొన్న తిరుపతి రావు, మేనం సంగీత, పమ్మిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, ఇందారపు చంద్రయ్య, నారమల్ల రాజేశ్వరి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, తాజా మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్‌లు, వార్డుసభ్యులు

మొగుళ్లపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మొగుళ్లపల్లి మండలంలోని 26 మంది సర్పంచ్‌లు, 204 వార్డు సభ్యులు సోమవారం తమ తమ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. మొగుళ్లపల్లి, ఇస్సి పేట గ్రామాల్లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మొట్లపల్లి, పిడిసిల్ల, పర్లపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపిడివో సురేందర్, ఎంపివో సుభాష్ చంద్రబోస్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన సర్పంచులు

**హసన్ పర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

.హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. మండల ప్రత్యేక అధికారి చేత ప్రమాణ స్వీకార పత్రాన్ని చదివి బాధ్యతలను చేపట్టారు. ఎంతో ఉత్సాహంగా గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచిన నాయకులు తమ బలగంతో ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు. మండలంలోని నాగారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన సందరాజు లావణ్య సంతోష్ ల ప్రమాణ స్వీకారోత్సవానికి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు హాజరై సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ గా బుర్ర రంజిత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. జయగిరి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తాళ్ల పెల్లి వెంకటేశ్వర్ల గౌడ్, ఉప సర్పంచ్ బుక్య అరుణ్ కుమార్, గ్రామ ప్రజల సమక్షంలో తన పాలకవర్గ సభ్యుల తో సహా ప్రమాణం స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. గంటూరుపల్లి గ్రామ సర్పంచ్ గా చల్ల రాకేష్ రెడ్డి తన పాలకవర్గంతో బాధ్యతలను చేపట్టాడు. సీతంపేట గ్రామ సర్పంచ్ గా మేక రమ్య భగవాన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అనంతసాగర్ గ్రామ సర్పంచ్ గా ఆమంచ వెన్నెల దయాకర్ ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. పెంబర్తి గ్రామ సర్పంచిగా తాళ్లపల్లి కుమారస్వామి బాధ్యతలు చేపట్టాడు. సిద్దాపూర్ గ్రామ సర్పంచిగా బొక్క హరీష్ గ్రామ సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేసి తన బాధ్యతలను చేపట్టాడు. అర్వపల్లి గ్రామ సర్పంచ్ గా అంబాల ప్రభాకర్, మల్లారెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ గా గాజు కృష్ణవేణి, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా తండ్రి సాంబయ్య, హరిచంద్ర నాయక్ తండ గ్రామ సర్పంచిగా బుక్య దేవేందర్, సుదనపల్లి గ్రామ సర్పంచ్ గా ఆకారపు లచ్చమ్మ లింగస్వామి, బైరాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా కల్లెబోయిన సురేందర్ , సీతా నాగారం గ్రామ సర్పంచ్ గా కూకట్ల సునీత రమేష్ లు ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. ప్రమాణస్వీకారం సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల అభిమానులు పెద్ద ఎత్తున మిఠాయి పంపకాలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించి విధుల్లో తమకు సహకరించాలని కోరారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా సర్పంచుల బంధుగణం పెద్ద ఎత్తున హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

**కాజీపేట్ డిసెంబర్22(ప్రభాతవార్త)**



ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు,దాస్యం.వినయ్ భాస్కర్ కాజీపేట డీజిల్ కాలనీలో భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వాలీబాల్ టోర్నీ పోస్టర్‌ను సోమవారం రోజున ఆయన నిర్వాహకులు,స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యువత,విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడుతాయని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు.గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని జేఎన్ఎస్ స్టేడియాన్ని అభివృద్ధి చేయడం, క్రీడాకారులకు కావాల్సిన వసతులను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.నియోజకవర్గ పరిధిలోని పలు పార్కులను ఏర్పాటు చేయడం, వాటిలో ఓపెన్ జిమ్ సెంటర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు మంద శ్రీనివాస్, ఆర్గనైజర్,ఎ రమేష్,వరుణ్,వెంకటేష్,శంకర్,రైనా. నాయకులు 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు,సీనియర్ నాయకులు నార్ల గిరి రమేష్,మహమ్మద్ సోనీ,డివిజన్ అధ్యక్షులు,బెదరకోట రంజిత్,నయీమ్ జుబేర్, షేక్ మహబూబ్,బసవ.యాదగిరి, కాటపూర్ రాజు,బర్గెల వినయ్,బొట్టు.రాజు, షాహిద్,రాబర్ట్,విజయ్,సునంద్,మతిన్, తదితరులు!!పాల్గొన్నారు

## ఆధ్యాత్మికత మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**


**డిసెంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:సోమవారం 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరెపల్లిలోని హరిహర అయ్యప్ప క్షేత్రంలో నిర్వహించిన మహాపడి పూజ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సతీసమేతంగా హాజరయ్యారు. అయ్యప్ప స్వాములతో కలిసి మణికంఠ స్వామిని కొలిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో ఆలయాల అభివృద్ధి కృషి చేశారని తెలిపారు. అన్ని మతాల విశ్వాసాలను కాపాడుతూ సర్వమతాలకు ప్రాధాన్యతనిస్తూ పండుగలను ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మాలధారణ మనిషి లో దృఢ చిత్తాన్ని పెంపొందించి, వ్యక్తిత్వ వికాసానికి, దేవుడి పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ రావు, చెన్నం మధు, సోదా కిరణ్, నాయకులు నార్లగిరి రమేష్, మిట్టపెల్లి రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, పున్నం చందర్, కుచన సునీల్, శరత్ చంద్ర, చాగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త పాలక వ ర్గాలు...

**ఐనవోలు,ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ పా లక వర్గాలు సోమవారం కొలు వు తీరాయి. ఆయా పంచా యతీలో నూత నంగా ఎన్నికైన సర్పంచులు పనికి బాధ్యతలు స్వీకరించా రు.మండలంలో 17 గ్రామ పం చాయతీలు ఉండగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు ప్ర మాణ స్వీకారం చేసి బాధ్యత లు చేపట్టారు.అనంతరం ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామ పెద్దలు నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన ఒరవడికి శ్రీకారం చు ట్టిన కొత్త సర్పంచులు...పాలనలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటే అందుకు పలువురు సర్పంచులు నూ తన ఒరవడికి శ్రీకారం చు ట్టారు.ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ గా ఆడెపు స్రవంతి ద యాకర్ బాధ్యతలు చేపట్టిన తదనంతరం దాత మామిండ్ల నాగరాజు మమత తో రూ.1 లక్ష 40,000 లతో జిపి ముం దు రేకుల షెడ్డు నిర్మాణం,నాపురం గ్రామంలో బొడ్రాయికి గ్రా నైట్,వాటర్ ప్లాంట్ ఏర్పాటు చే సి నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా నిరూపితం చేశా రు.ఈ సందర్భంగా నూతన బా ధ్యతలు చేపట్టిన సర్పంచ్ ఆడె పు స్రవంతి దయాకర్ మాట్లా డుతూ ఒంటిమామిడిపల్లి గ్రామం ఇప్పటికే అన్ని రంగా లలో అభి వృద్ధిలో ముందుం దని,అన్ని వర్గాల ప్రజల,గ్రామ అభివృద్ధి కమిటి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.నరసింహులగూడెం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి న పోలేపల్లి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అందరిది కులాలు,వర్గాలు అనే తేడా లేకుండా గ్రామాన్ని ఆద ర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అన్నారు.గ్రామ పంచాయతీ నిర్ణయాలు పార దర్శకంగా ప్రజల భాగ స్వా మ్యంతో తీసుకుంటామని అ న్నారు.కక్కిరాలపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా బాధ్య తలు చేపట్టిన బర్ల వాణి రవి మాట్లాడుతూ పార్టీల,కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొ న్నారు.



## జగన్నాథ్ పల్లి గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22**



రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామ నూతన సర్పంచ్ అభ్యర్థి బద్దం సుగుణమ్మ గారు, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు మండల సీనియర్ నాయకులు శ్రీ నంగునూరి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నంగునూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జగన్నాథపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులపై ఉంచిన అపార విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన బద్దం సుగుణమ్మ గ్రామాభివృద్ధి, ప్రజాసేవనే పరమావధిగా తీసుకుని పని చేయాలని ఆకాంక్షి ంచారు. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, పారిశుద్ధం, వీధి దీపాల ఏర్పాటు, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యా, వైద్య సదుపాయాల మెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు..పేదలు, రైతులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామంలో వర్గభేదాలు, పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగాలని, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే ప్రజాపాలన అందించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామ స్వరాజ్యం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉందని, జగన్నాథపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుండే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని శ్రీ నంగునూరు అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ గూడెల్లి శ్రీను, మండల సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ వెంకన్న నాయక్ , మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు శాలువాతో సన్మానం

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22**

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు.ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేయబోతున్నా రాయపర్తి పట్టణ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,మరియు వార్డ్ మెంబర్లు కుంట రాజు,ఎండీ అఫ్రోజ్,పీరని రాజబాబు,ఐత జాముని,పాపిడికాయల సుజాత,లను ఘనంగా సన్మానిచ్చినా కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు..అనంతరం ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు,కాంటెస్టేడ్ సర్పంచ్ అభ్యర్థిని శ్రీమతి కుంట వినోదాప్రభాకర్ సౌగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ప్రమాణ స్వీకారం చేయబోతున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులనూ ఘనంగా శాలువాలతో సన్మానించీ,శుభాకాంక్షలు తెలిపీ, గ్రామ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిచాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి సహింద్రా బిక్షపతి ప్రమాణ స్వీకారోత్సవం

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22**

రాయపర్తి మండల కేంద్రంలో డిసెంబర్ 22వ తేదీన ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఇంటి నుండి గ్రామ ప్రజలు కార్యకర్తలతో బయలుదేరి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ పూలమాలలు వేసి గ్రామం అభివృద్ధి నా లక్ష్యం, గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు తీసుకెళ్త ,అభివృద్ధి పనులు చేస్తాను .ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వామ్మ చేయకుండా ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందిస్తానని సహేంద్ర బిక్షపతి తెలియజేశారు. నన్ను ఆదరించి సర్పంచ్ చేసినందుకు రాయపర్తి గ్రామ ప్రజలకు కృతజ్ఞలతో రుణపడి ఉంటానని తెలియజేశారు.